ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

Telephone: 4343

122360

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

File Copy
Department of Information and Publicity
Govt. of Andhra Pradesh

'మావో భావాలు'

పీకింగ్ జూన్ 26— ప్రస్తుతం అల్బేరియాలో విరివిగా అమ్ముడుపోతున్న పుస్తకం ఏదో తెలుసా? "చైర్మన్ మావో జేడుంగ్ సూక్తులు" అనే గ్రంథం.

కొనేవారందరు కమ్యూనిస్టులుకాదు; సానుభూతి పరులైనా కాదు. అ పుస్తకంలో ఏముందో తూద్దామని కొంటున్నారు. ఆ పుస్తకం ఎర్రటి ప్లాస్టిక్ అట్టతో ఆకర్షణీయంగా ముద్రించబడింది. వెల 25 పెంట్లు. కాబట్టి అందుకని చాలా పెద్దగా ఎగబడి కొంటున్నారట.

సంపుటి 7 :: సంచిక 354 | విజయవాడ, జూన్ 27, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

"మా చర్చలు ప్రయోజనకరం"-జాన్సన్, కోసిగిన్‌ల ప్రకటన

శిఖరాగ్రసభపల్లి యుద్ధ ప్రమాదం కొంతవరకు తగ్గగలదని మానవాళి ఆశించవచ్చునని అమెరికా అధ్యక్షుని వ్యాఖ్య

ప్రపంచ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలను తెలుపుకున్నట్టు సోవియెట్ ప్రధాని వివరణ

గ్లాస్‌బరో జూన్ 26—

ప్రెసిడెంట్ జాన్సన్, ప్రధాని కోసిగిన్‌ల శిఖరాగ్రచర్చలు నిన్న ఇక్కడ ముగిసినవి ఈ చర్చలు "ప్రయోజనకరమైనవ"ని నాయకు లిరువురు ప్రకటించారు. కాని నిర్దిష్టమైన ఒప్పందాలేమీ చేసుకోలేదు

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై ఒకరి అభిప్రాయాలను ఒకరికి తెలియ జేసుకొన్నట్టు సోవియెట్ ప్రధాని పేర్కొనగా, తమ చర్చలవల్ల ప్రపంచానికి యుద్ధ ప్రమాదం కొంతవరకు తగ్గినట్టుగా మానవాళి ఆశించ వచ్చునని జాన్సన్ వ్యాఖ్యానించారు.

ప్రధాని కోసిగిన్

నిన్న రెండవసారి చర్చలు ముగిసిన తర్వాత సమావేశం భవనం ఎదుటవున్న ప్రజల నుద్దేశించి జాన్సన్ మాట్లాడుతూ, తాము చర్చించిన సమస్యలపై తరచు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొనడానికి ఉభయులు అంగీకరించినట్టు వెల్లడించారు.

పెక్కు సమస్యలపై మా దృక్పథాన్ని పరస్పరం అవగాహన చేసుకొనడానికి జరిగిన కృషిలో మరింత అభివృద్ధిని ఈ సమావేశంలో సాధించినట్టు ఆయన చెప్పారు.

"ఈ చర్చల ఇంతకు ముందు జరిగిన చర్చలన్నింటికంటె ప్రయోజనకరమైనవని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను" అని జాన్సన్ ఉద్ఘాటించారు

గ్లాస్‌బరో శిఖరాగ్రసభ రెండవ సమావేశం అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగింది.

ప్రధాని కోసిగిన్, ఆయన కుమార్తె లూడ్మిలా గ్విషియాని ఇక్కడనుంచి న్యూయార్కు బయలుదేరినప్పుడు వారికి మాస్కోలో ప్రెసిడెంట్ జాన్సన్, ఆయన కుమార్తె లిండా విడ్కోలు చెప్పారు.

ఈ శిఖరాగ్ర సమావేశంలో వియత్నాం, నిమ్న ఆసియా, మధ్యతర ప్రపంచ సమస్యలపై మెరికన్ సోవియెట్ భేదాలు పరస్పరమన్నటికి, రెండుదేశాల దృక్పథాలను నాయకులిరువురు మరింతగా అవగాహన చేసుకోవడానికి తోడ్పడినవి.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం

కోసిగిన్‌తో తాను జరిపిన చర్చలలో అణ్వస్త్రవ్యాప్తి నిరోధానికి సంబంధించిన సమస్యలపై కొంత పురోభివృద్ధి సాధించినట్టు ప్రెసిడెంట్ జాన్సన్ చిన రాత్రి వాషింగ్టన్‌లో చెప్పాడు.

గాస్‌బరో నుంచి తిరిగివచ్చిన వెంటనే వైట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమస్యను గురించి అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోలు మరికొంత చర్చించగలరని తెలియజేశారు.

శిఖరాగ్ర చర్చలకు రెండవదశా సమావేశం పారంభం కావడానికి ముందు ప్రెసిడెంట్ జాన్సన్, ప్రధాని కోసిగిన్‌లు ఇరువురూ చిరకాల మిత్రులకు సంస్మరణ అభినందనలు తెలియజేసుకున్నారు.

జాన్సన్ కోసిగిన్‌ల రహస్య చర్చలు

ప్రెసిడెంట్ జాన్సన్ కోసిగిన్‌లు నిన్న మధ్యాహ్నం 1-30 గంటలకు విందు సందర్భంలో రహస్యచర్చలు జరిపారు. ఆ విందులో అధ్యక్షులిరువురూ, వారి సలహాదార్లు మాత్రమే పాల్గొన్నారు.

నిన్న జరిగిన చర్చలలో ప్రెసిడెంట్ జాన్సన్‌కు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, రక్షణమంత్రి మెక్‌నమారా, వియత్నాం సమస్యపై జాన్సన్‌కు సలహాదారు రోస్టోవ్, ఆసియా వ్యవహారాలని విభాగపు అధ్యక్షులు జార్జ్ బుండీ, మాస్కోలోని సోవియెట్ రాయబారి థాంప్సన్, అమెరికా సందార రాయబారి హారిమన్‌లు తోడ్పడ్డారు.

సోవియెట్ యూనియన్ తరపున ప్రధాని కోసిగిన్‌తో పాటు విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో, అమెరికాలో రష్యా రాయబారితో బ్రిటన్ సమితిలో రష్యా శాశ్వత ప్రతినిధి ఫెడరెంకోలు హాజరైనారు.

వాషింగ్టన్‌లో జాన్సన్ ప్రకటన

"మా సమస్యలన్నీ ఈ రెండు సమావేశాలవలనే పరిష్కారం కాగలవని మేము ఆశించ లేదు" అని జాన్సన్ అన్నారు.

వియత్నాం సమస్యపై సోవియెట్ యూనియన్, అమెరికాల మధ్యగల విభేదాలు అందరికీ తెలిసినవేనని ఆయన అన్నారు.

"ఇట్టి సమావేశాలవల్ల ప్రపంచంలో శాంతి సాధన సాధ్యపడదు. అయితే, ప్రపంచ సమస్యలపై పరస్పర అవగాహన కలగడానికి ఇవి తోడ్పడగలవు అని జాన్సన్ అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్

గ్లాస్‌బరో శిఖరాగ్ర సమావేశం పరిసమాప్తి

గ్లాస్‌బరోలో జాన్సన్, కోసిగిన్‌ల మధ్య శిఖరాగ్రసభ రెండవదశా సమావేశం భారత కాలమానం ప్రకారం నేటి తెల్ల వారుఝామున 3.55 గంటలకు ముగిసింది.

జాన్సన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 26— సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తో సమావేశం అనంతరం ప్రెసిడెంట్ జాన్సన్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఈ చర్చలవల్ల ప్రపంచానికి యుద్ధ ప్రమాదం కొంతవరకు తగ్గినట్టు ప్రజలు ఆశించవచ్చునని అన్నారు.

గ్లాస్‌బరోనుంచి తిరిగి వచ్చిన తరువాత ఆయన మాట్లాడుతూ శాంతిసాధనకు ఎవరు ఎట్టి మార్గనచేసినా వారికి అనుగుణంగా వ్యవహరించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని ఆయన తెలియజేశారు.

ఇజ్రాయెల్ సేనలు ప్రస్తుతం వున్న ప్రాంతాలనుంచి ఉపసంహరించుకోవాలని జాన్సన్ అర్థించారు అయితే స్వతంత్ర రాజ్యంగా మనగలిగేదానికి ఇజ్రాయెల్ హక్కులను గుర్తించే సమస్యపై కోసిగిన్‌తో తనకు ఒప్పందం కుదిరినట్టు ఆయన చెప్పారు.

తాము చర్చించిన రెండు ప్రధానసమస్యలపైనా సమాధానాలు లభించాయని అయన అన్నారు

శిఖరాగ్రసభ అత్యవసరమని, అమెరికా సోవియెట్ యూనియన్‌లు మంత్రులస్థాయిలో చర్చలు కొనసాగించగలవని జాన్సన్ అన్నారు.

పశ్చిమ ఆసియా, వియత్నాం యుద్ధసమస్యలపై ఎట్టి అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. అయితే అణ్వస్త్రాల వ్యాప్తి పరిమితం చేసే సమస్యపై ఒక అంగీకారం కుదిరినట్టు జాన్సన్ చెప్పారు.

పశ్చిమ ఆసియా సమస్య

ఒక సత్వర రాజ్యంగా ఇజ్రాయెల్ హక్కును గుర్తించాలని తమ ఇరువురు అంగీకరించినట్టు జాన్సన్ చెప్పారు.

పశ్చిమ ఆసియాలో పరిస్థితులు మెరుగుపడిన తర్వాత మాత్రమే ఇజ్రాయెల్ సేనలు యుద్ధ విరమణ రేఖలను ఉపసంహరించుకొనాలని తాము సూత్రప్రాయంగా అంగీకరించినట్టు జాన్సన్ తెలియజేశారు.

వియత్నాం సమస్యపై రెండు దేశాల అభిప్రాయాలు విరుద్ధంగా వున్నవని ఆయన అన్నారు.

"కెరళకు బియ్యం రవాణాకు వ్యాగన్ల కొరత లేదు"

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 26— వాగన్ కొరత కారణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి కేరళకు బియ్యం రవాణాకు ప్రతి బంధకం ఏర్పడిందనే విషయాన్ని రైల్వే మంత్రి శ్రీ హనూమాన్ విరాకరించారు.

శ్రీ వాసు దేవనాయర్, మరి కొందరు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆయన ఈ నెలలో కేరళకు కేటాయించిన మొత్తం 62 వేల టన్నులలో జూన్ 24 వ తేదీ నాటికి 35 వేల టన్నులు రవాణా చేయడం జరిగిందని చెప్పారు.

కేరళ ప్రభుత్వం పెట్టిన ఇండెంట్ల మేరకు వ్యాగన్ల కొరవ వచ్చిన డిమాండు తీర్చడం జరిగిందని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ హనూమాన్ మామిడి పళ్ళ రవాణా వల్ల బియ్యం రవాణాకు చిక్కు కలగలేదని తెలియ జేశారు.



కుళ్ళు కళ్ళతో చూడగా...

జాన్సన్-కోసిగిన్ చర్చలు "ఏదో కుళ్ళు బేరానికే జరుగుతున్నా"యని చౌ ఎన్-లై విమర్శించాడు

ఢిల్లీనుంచి ఢాకా చేరిన చైనా దౌత్య సిబ్బంది

వారిని స్వదేశం తరలించడానికి పీకింగ్‌నుంచి ప్రత్యేక విమానం రాక

హాంకాంగ్ జూన్ 26—

కడచిన వారం న్యూఢిల్లీలో సంభవించిన అల్లర్లలో గాయపడగా, స్వదేశానికి తిరిగి వెడుతున్న పదిమంది చైనీస్ ఎంబసీ ఉద్యోగులను ఢాకానుంచి తీసికొని రావడానికి నిన్న చైనా ఒక ప్రత్యేక విమానాన్ని పంపినట్టు పీకింగ్ రేడియో ప్రకటించింది.

వారు బుధవారం మధ్యాహ్నం ఢాకా వచ్చారు. వారు మొన్న న్యూఢిల్లీలో బయలుదేరారు.

ఢాకాకు పంపిన విమానంలో చైనీస్ విదేశాంగశాఖ నుంచి "దౌత్యతాయుతుడైన వ్యక్తి, "విప్లవ వర్గాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది వున్నారని పీకింగ్ రేడియో తెలియచేసింది

క్షతగాత్రులైన చైనీస్ ఉద్యోగులను ఢిల్లీనుంచి తీసుకొని రావడానికి పీకింగ్ పంపగల విమానం న్యూఢిల్లీలో దిగడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించని కారణంగా వారిని వీలైనంత త్వరగా స్వదేశానికి చేర్చడం కోసం పాకిస్తానీకు విమానాన్ని పంపడానికి విశ్రాంతినిచ్చినట్టు రేడియో పేర్కొన్నది.

ఢాకాలో చైనీస్ సిబ్బందికి స్వాగతం

ఢాకా జూన్ 26— ఇండియానుంచి బహిష్కృతులై ఇక్కడికి వచ్చిన ఎనిమిదిమంది చైనీస్ దౌత్యోద్యోగులకు విమానాశ్రయంలో మనస్సారం మిచ్చారు.

వారు బుధవారం నుంచి పీకింగ్ వెడుతూ విమానంలో ఢాకా వచ్చారు.

వారికి స్వాగతం చెప్పినవారిలో పాకిస్తాన్‌లోని చైనీస్ దౌత్య ప్రతినిధి హువాంగ్, కొందరు పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగులు. పాకిస్తాన్ చైనా మైత్రి సంఘం సభ్యులు వున్నారు. సలుగురు డాక్టరు. నర్సులు. చైనీస్ విమానికుల సమేతంగా సుమారు 20 మంది చైనీయులు కూడా విమానాశ్రయానికి హాజరయినారు.

చైనీస్ దౌత్యోద్యోగులందరు తలల మీద ఎట్టెలు వేసుకుని వున్నారు. ఇద్దరిని స్ట్రెచర్ మీద తీసుకొని వచ్చారు. వారి వద్ద మావో గ్రంథ సంకలనం, ఒక పెద్ద మావో ఫోటో వున్నాయి.

చైనీస్ దౌత్య సిబ్బందిలో ప్రధాన కార్యదర్శి చెన్ టాంచి సహాయోద్యోగి చాంగ్ టెన్‌సియాంగ్ వున్నారు. తమపై అమానుష దౌర్జన్యం సాగించినట్లు తెల్పుతూ, పాకిస్తాన్ పత్రికలకు వారు ఒక ఎక్కటనను ఎదిని వివరించారు.

ప్రారంభంలో పాకిస్తాన్-చైనా మైత్రి సంఘం అధ్యక్షుడు మీర్జా కుమార్ హఫీజ్ చైనీయులకు స్వాగతంచేయుతూ చైనా దౌత్యోద్యోగులపట్ల ఇండియనీల అమానుష ప్రవర్తన తమకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.

ఖట్మండూలో ఇండియా వ్యతిరేక నినాదాలు

ఖట్మండూ, జూన్ 26— ఇండియానుంచి బహిష్కృతులై స్వదేశానికి తిరిగి వెడుతూ నిన్న ఇక్కడినుంచి ఢాకా ఎయిరుపై వెళ్ళిన చైనీస్ కౌత్యోద్యోగులకు దాదాపు వెల్లు వందల మంది చైనీయులు వీడ్కోలు పలికారు. నేపాలు డాక్టరు. నర్సులు. చైనీస్ విమానికుల సమేతంగా సుమారు 20 మంది చైనీయులు కూడా విమానాశ్రయానికి హాజరయినారు.

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడిక్కడకు వచ్చారు.

ఆయన కెనడాలో ఎనిమిది రోజులపాటు పర్యటిస్తారు.

మాంట్రియల్‌లో జరుగుతున్న అంతర్జాతీయ ప్రదర్శన కాలో భారత వారోత్సవం ప్రారంభోత్సవానికి డాక్టర్ హుస్సేన్ ఇక్కడికి వచ్చారు.

ఆయనకు అట్టావా విమానాశ్రయంలో కెనడా గవర్నర్ జనరల్, కెనడా మంత్రివర్గ సభ్యులు, భారత హైకమిషనర్, ప్రభృతులు స్వాగతం చెప్పారు.

లండన్ విమానాశ్రయంలో పత్రికా గోష్ఠి

లండన్, జూన్ 26— లండన్ విమానాశ్రయంలో డాక్టర్ హుస్సేన్ ఆగినప్పుడు సూయెజ్ కాలువ మూసివేయడం ఫలితంగా ఇండియాలో ఆహార సంక్షోభాన్ని గురించి మాట్లాడుతుండగా భారత దౌత్యోద్యోగి అడ్డు తగిలారు.

ఇండియాలో ఆహారం కొరతను గురించి అడిగిన ప్రశ్నకు డాక్టర్ హుస్సేన్ సమాధానం చెబుతూ ఇండియా ఈ నాడు జీవనాన్ని ఎదుర్కొంటున్నదని అన్నారు.

సూయెజ్ కాల్వను మూసివేసిన ఫలితంగా ఆహారం పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదా? అని ప్రశ్నించగా తిండిగింజలను తీసుకొని వస్తున్న నౌకలు ఇండియాకు ఆలస్యంగా చేరగలవని దానివల్ల ఇండియా చిక్కులకు లోను కాగలదని అన్నారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ అట్టావా ఆగమనం

కెనడాలో ఎనిమిది రోజుల పర్యటనకు

అట్టావా జూన్ 26—

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి

నక్షల్ బారిఅల్లర్లు కేంద్రజోక్యాన్ని అపేక్షించే స్థాయిలో లేవని లోకసభలో ప్రధాని ప్రకటన

కేంద్ర రాష్ట్ర వివాదాల పరిష్కారానికి ఒక శాశ్వత సంఘాన్ని నెలకొల్పాలనే ఆలోచన లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 26—

గత వారం తాను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీతో "ఫోన్"లు, నక్షల్‌బారీ పరిస్థితులను గురించి చర్చించినప్పుడు ఈ రెండు విషయాలకు సంబంధించి పరిస్థితులు మెరుగు పడుతున్నాయని ఆయన చెప్పారని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై వచ్చిన ప్రశ్నల పరంపరకు సమాధానం చెబుతూ ఆమె నేడు లోకసభలో పై విధంగా అన్నారు. కాని వీటిలో ఎక్కువ ప్రశ్నలు పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితికి సంబంధించి ఉన్నాయి.

పశ్చిమబెంగాల్ శాంతి భద్రతల పరిరక్షణకు రాజ్యాంగంలోని 356 సూత్రం క్రింద చర్యతీసుకోడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏమి అవరోధం కలిగింపని శ్రీ కిరంజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వానికి ఎట్టి అటంకం కలుగలేదని అటువంటి అవసరం ఏర్పడినప్పుడు ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని శ్రీమతిగాంధీ అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఉపేక్షించి జిల్లా మేజిస్ట్రేట్‌లు, పోలీసు సూపరింటెండెంటు సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా ఆ రాష్ట్రగవర్నర్ శ్రీ ధర్మ వీర్‌కు ఆదేశాలు పంపించినట్టు వచ్చిన ఆరోపణలను ఆమె ఖండించారు.

కేంద్ర రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచడానికి రాజ్యాంగాన్ని సవరించాలని ప్రభుత్వం భావిస్తున్నదా అని శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి ప్రశ్నించారు. నక్షల్ బారీకి పార్లమెంటరీ ప్రతినిధి వర్గాన్ని పంపాలనే ప్రతిపాదన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి వ్యక్తిరేకించిన మీదట ఎందుకు ఉపసంహరించబడిందని అయన అడిగారు.

దీనికి సంబంధించి రాజ్యాంగం ఎంత మాత్రం అడ్డు రాదని శ్రీమతి గాంధీ అన్నారు. నక్షల్ బారీలో పరిస్థితులు మెరుగు పడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని, ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పినట్టు శ్రీమతి గాంధీ అన్నారు.

నక్షల్‌బారీకి పార్లమెంటరీ ప్రతినిధివర్గాన్ని పంపే ప్రతిపాదనను విరమించుకోవలసిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి తనకు వ్రాసిన ఒక లేఖను ప్రధాని స్పీకరికి అందజేశారు.

ప్రతినిధివర్గాన్ని పంపాలని ఈ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించినప్పుడే ఈ సమయం స్పీకర్ రంగంలోకి వస్తాడని డిప్యూటీ స్పీకరి చెప్పారు.

ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరిగా రెవెన్యూ పంపకానికి సంబంధించి రాజ్యాంగాన్ని మార్చాలనే మాటనను తోసిపుచ్చారు.

పశ్చిమ బెంగాలీ ప్రభుత్వాన్ని కింద పరచే విధంగా ప్రకటన చేయవద్దని తన మంత్రి వర్గ సభ్యులకు సలహా ఇవ్వవలసిందిగా శ్రీ జ్యోతిర్మయబాను అన్నప్పుడు అటువంటి ప్రకటన ఏదీ మంత్రులు చేయలేదని శ్రీమతి గాంధీ సమాధానం చెప్పారు.

నక్షల్‌బారీ సంఘటనలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎందుకు తొక్కిసలాట చేసుకోలేదని శ్రీ కిరంజన్ అడిగిన ప్రశ్న సభలో గందరగోళాన్ని సృష్టించింది.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించడానికి ఈ పథను వేదికగా చేసుకోవడం జరుగుతున్నదని ఆరోపించారు. అంతట డిప్యూటీ స్పీకర్ తొక్కిసలాటను నివారించుకొని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కళంకం ఆపాదించే విధంగా సభ్యులు ప్రసంగించవద్దని కోరారు.

కేంద్రం రాష్ట్రాల మధ్య తలఎత్తే వివాదాల పరిష్కారానికి ఒక శాశ్వత సంఘాన్ని నెలకొల్పబోతున్నారనే ప్రశ్నకు సమాధానంగా "లేదు"అని శ్రీమతి గాంధీ సమాధానం ఇచ్చారు.

వివాదాలు తలఎత్తినప్పుడు పరస్పర సంప్రతింపులు, వ్యక్తిగత చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకో వచ్చునని ఆమె అన్నారు.

తూర్పు పశ్చిమ తీరాల రక్షణకు రెండు నౌకా దళాలు

రక్షణ పద్దుపై లోకసభ చర్చ సందర్భంలో దండేకర్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 26— ఇండియా తూర్పు, పశ్చిమ సముద్రతీరాల రక్షణకు రెండు నౌకాదళాలను నిర్మించాలని, అంతమాన్ దీవులలో అత్యంత ప్రాధాన్యమైన వైమానిక స్థావరాన్ని నెలకొల్పాలని నేడు లోకసభలో రక్షణ పద్దుపై చర్చ సందర్భంలో స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎస్. దండేకర్ సూచించారు.

మన నౌకాదళంలో ఎక్కువభాగం పశ్చిమ తీరాన కేంద్రీకరించబడింది. తూర్పుతీరానికి కూడా అంతర్జాతీయ ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

తనకు అండమాన్ సముద్రాన్ని బట్టి రెండు నౌకాదళాలను ఏర్పాటుచేసి నౌకాదళాధిపతి పర్యవేక్షణ కింద ఉంచాలని ప్రతిపాదనలు ఉన్నాయని వీటిని ఇకనైనా కార్యరూపానికి నిర్ణయం తీసుకోవలేనో ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు.

రెండు నౌకాదళాలకు వ్యయం అధికమవుతుందనే ప్రశ్నకు సమాధానమిస్తూ జాతీయ భద్రతకు సంబంధించిన రక్షణశాఖకు గ్రాంటు ఇవ్వడానికి పార్లమెంటు ఎప్పుడు వెనుకాడిందని శ్రీ దండేకర్ ప్రశ్నించారు.

తూర్పు నౌకాదళం వద్ద శక్తి వంతమైన విమాన వాహక నౌకలు తప్పనిసరి నౌకలు ఉండాలని, ఒక దైవదాలి మొదలైన నౌకాదళాలు కావాలని అయన అన్నారు

చర్చల ద్వారా పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారం

నేపాల్ రాజు మహేంద్ర సూచన

ఖట్మండూ జూన్ 26. పశ్చిమ ఆసియా వంటి సమస్యలను శాంతియుత సహజీవనం ప్రాతిపదికపై పరస్పర సంప్రతింపుల ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని నేపాల్ రాజు మహేంద్ర పన్న సూచించారు

పశ్చిమ ఆసియా యుద్ధవిరమణ జరిగినందువల్ల ఆ సమస్య పరిష్కారం సాధ్యం కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు

వియత్నాం సమస్యను గురించి ప్రస్తావిస్తూ కొన్నిసంవత్సరాలుగా అక్కడ జరిగిన పరిణామాలకు అర్థాన్ని పోతున్నట్టు వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కారమార్గం కనుగొనడం అవసరమని ఆయన అన్నారు.

పైసూరు ఆరోగ్యమంత్రి శ్రీ కె. పుట్టస్వామి జూన్ 25 వ తేదీన మాట్లాడుతూ రెండు ఆయుర్వేద కళాశాలలలో డిగ్రీకోర్సులను ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలియ జేశారు.

1967 జూన్ 27 మంగళవారం
శ్రీ పరంగనామ సంవత్సరి
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి ఉ॥ 8-44 శతభిషం: రా॥ 1-44
వర్జ్యం: ఉ॥ 7-55 నుంచి 9-28 వరకు

1967 జూన్ 28 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరి
జ్యేష్ఠ బహుళ షష్ఠి
షష్ఠి ఉ॥ 9-51 పూర్వాభాద్ర: రా॥ 8-15
వర్జ్యం: ఉ॥ 8-41 నుంచి 10-26 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

దుష్టబుద్ధికి....

దుష్టబుద్ధికి ప్రపంచమంతా దుష్టంగానే కనబడుతుంది కుట్రలు అలవాటైన వాడికి లోకమంతా తనపై కుట్రచేస్తున్నట్టే కనబడుతుంది.

కనుకనే ప్రెసిడెంట్ జాన్సన్, ప్రధాని కోసిగిన్‌ల శిఖరాగ్ర సభ చైనా ప్రధాని చౌ ఎన్ లైకు కేవలం కుట్ర వ్యవహారంగా కనిపిస్తున్నది. జాంబియా ప్రెసిడెంట్ కౌండా గౌరవార్థం చేసిన విందు సందర్భంలో మాట్లాడుతూ "అమెరికన్ సామ్రాజ్యవాదులు, సోవియెట్ రివిజనిస్టులు" తమ ప్రయోజనాల కోసం ఐక్యరాజ్యసమితిని వినియోగించుకుంటున్నారని అతడు విమర్శించాడు.

అవును, మరి చైనా ప్రధానికి జాన్సన్, కోసిగిన్‌ల సమావేశం కంటకప్రాయంగా వుండడంలో ఆశ్చర్యం లేదు. చైనా కోరుతున్నది ప్రపంచశాంతిని కాదు, ప్రపంచ మారణహోమాన్ని అమెరికా, రష్యా కూటాల మధ్య సమాధానాన్ని కాదు. విద్వేషాన్ని.

మొన్నటి పశ్చిమ ఆసియా సంక్షోభంలో అమెరికా, రష్యాలు రెండూ సాధ్యమైనంత నిగ్రహంతో ప్రవర్తించాయి. ఈ కారణం చేతనే పశ్చిమ ఆసియా యుద్ధం విస్తరించకుండా ఏదో విధంగా త్వరిలోనే ముగిసిపోయింది.

దీనికి ప్రపంచమంతా సంతోషిస్తుండగా ఒక్క చైనాకు మాత్రమే ఇది అసహ్యంగా తోచింది దాని దృష్టిలో పశ్చిమ ఆసియా యుద్ధం కొనసాగి వుండవలసింది; విస్తరించి వుండవలసింది; అరబ్‌ల పక్షాన రష్యాకూడా యుద్ధరంగంలోకి దిగివుండ వలసింది. కాని అమెరికాతో కలిసి అది కుట్రచేయడం చేతనే ఆవిధంగా జరగలేదు

పశ్చిమ ఆసియా యుద్ధం ప్రస్తుతానికి ముగిసిపోయినా, పూర్తిగా శాంతి నెలకొనలేదు. శాంతి పునస్థాపనకు ప్రయత్నించడానికే కోసిగిన్ న్యూయార్క్ వెళ్ళారు అనంతరం ప్రెసిడెంట్ జాన్సన్‌ను స్వయంగా కలుసుకున్నారు.

జాన్సన్, కోసిగిన్‌ల సమావేశం పూర్తి ఫలప్రదం కానిమాట నిజమే వారు పశ్చిమ ఆసియానుంచి వియత్నాం వరకు, అణ్వస్త్ర వ్యాప్తినిరోధం వరకు సమస్త సమస్యలను చర్చించారు వీటిపై ఉభయుల అభిప్రాయాల వైరుధ్యం జగద్విదితమే మొదటిసారిగా సమావేశమై, ముఖాముఖి చర్చలు జరిపినంత మాత్రాన వాటిపై ఉభయులకు అంగీకారం కుదురుతుందని ఆశించడం కష్టం జరిగింది కూడా అంతే చర్చల తర్వాత సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు, అంటే అంగీకారం కుదరలేదనే అర్థం.

అయినప్పటికీ, వారిసమావేశం వృథాగా జరిగినదని అనగలమా? ప్రపంచంలో కెలా అతిశక్తివంతమైన రాజ్యాల అధినేతలు కలుసుకున్నారు ఒకరితో ఒకరు పరిచయం కావించుకున్నారు ప్రధానమైన సమస్యలపై ఎవరి అభిప్రాయాలెటివో ఒకరికొకరు ఎరుక పరచుకున్నారు.

అ తేకాదు. పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా అమెరికా, రష్యా లమధ్య పరస్పరాసుమానాలు పెరిగాయి; వైరుధ్యాలు పెరిగాయి. ఉభయుల సంబంధాలు దిగజారిపోయాయి; తిరిగి పచ్చన్నయుద్ధం ప్రారంభం కాగలదా అనిపించేవరకు పరిస్థితి వెళ్ళింది.

కాగా, వారిరువురు ఒకరినొకరు కలుసుకొనడానికి, చర్చించడానికి అంగీకరించడమే ఒక విశేషం. తిరిగి ఉభయదేశాల సంబంధాలు యథాతథికి పునరుద్ధరణ కావడమే హర్షించదగింది తమ చర్చలు "ప్రయోజనకరంగా" జరిగినవని ప్రధాని కోసిగిన్ చెప్పడంలోని అర్థం ఇదే.

అయితే, సరిగా ఇదే చైనాకు గిట్టనిది. అమెరికా, రష్యాల సంబంధాలు మరింత చెడిపోవడమే, ఉద్రిక్తత తొలగడమే పీకింగ్‌కు కావాలి వాటి సంబంధాలు యథాతథంగా వున్నంతవరకు ప్రపంచ శాంతికి భంగంరాదు కనుకనే, జాన్సన్, కోసిగిన్‌ల మధ్యా సమావేశం చైనాకు కుట్రగా కనిపిస్తున్నది.

నాగార్జునసాగర్ రెండవ దశ

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపట్ల మైసూరుకు ఇంత కన్నెర్ర దేనికో తెలియదు, దాని నిర్మాణం మొత్తం దేశానికే ప్రయోజనకరం కానుండగా, దాన్ని పూర్తికాకుండా చేయడానికి ఇంత తాపత్రయం దేనికో తెలియదు

ప్రాజెక్టు రెండవదశను ఆంధ్రప్రదేశ్ చేపట్టకుండా చేయడానికి మైసూరు ప్రభుత్వం కొంతకాలంగా శతవిధాల ప్రయత్నిస్తున్నది దానివల్ల తమకు కృష్ణా జలాలలో న్యాయంగా రావలసిన వాటారాకుండా పోతుందట. అందుచేత దానికి అనుమతి మంజూరు చేయరాదని కేంద్రాన్ని అది ఒత్తిడి చేస్తున్నది. మైసూరు, మహారాష్ట్రి ప్రభుత్వాలను సంప్రతించకుండా అనుమతి మంజూరు చేయబోమని కేంద్రం హామీ ఇచ్చినట్టు కూడా అది చెప్పుకుంటున్నది.

నిజానికి, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో మొదటి దశ, రెండవదశ అంటూలేవు ఉన్నది ఒకటే ప్రాజెక్టు ఒక్కసారిగా దాన్ని పూర్తి చేయగల ఆర్థిక స్తోమతలేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదట కొంతఎత్తువరకు డామ్ నిర్మాణాన్ని జరపడానికి నిశ్చయించింది దాన్ని మొదటిదశ అని వ్యవహరిస్తున్నాము. దానికి కూడా హెచ్చుఖర్చు అవుతున్నది. ఇంత ఆలస్యం జరుగుతున్నది.

ఆ తర్వాత ఆర్థిక పరిస్థితులు అనుకూలించినప్పుడు మరికొద్దిపాటి ఖర్చుతో మరొక పది పదిహేను లక్షల ఎకరాలకు నీటివిపారించే విధంగా డామ్ ఎత్తును పెంచుకోవచ్చు. అంతే కాక విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పత్తి చేయవచ్చు.

అందువల్ల, ప్రాజెక్టులో మొదటిదశ, రెండవదశ అన్నవి అరికి సౌకర్యార్థం నిర్ణయించుకున్నవే తప్ప ప్రాజెక్టులో స్వభావసిద్ధంగా వున్నవి కావు.

కనుక, ప్రాజెక్టు మొదటిదశను మాత్రమే అంగీకరించడమంటే దాన్ని మధ్యలో ఆపివేయడమన్నమాటే. ఇది ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం చేయడమే కాగలదు. దీనికి కేంద్రం - మైసూరు చెబుతున్నమాట నిజమైతే- ఏ విధంగా అంగీకరించిందో తెలియదు

ఏమైనా, ఈ సమస్యను సంవత్సరాలతరబడి నానబెట్టి వుంచడం శ్రేయస్కరం కాదు. ఇదివరలో - ఒకసారి 1951 లో, మరొకసారి 1963 లో -రెండుసార్లు ఈ సమస్యను పరిష్కరించడం జరిగింది. రెండు పరిష్కారాలను మైసూరు, మహారాష్ట్రిలు కాదంటున్నాయి వాటి అడ్డుపుల్లలకు, అభ్యంతరాలకు అంతులేదు. ఎంత కాలం ఈ అనిశ్చిత స్థితి. ఏదో ఒకటి ఇకనైనా తెగవేసి చెప్పడం కేంద్రం విధి కాదా?

ధర్మసత్రం

"అంతములేని ఈ భువనమంత పురాతన పాంథశాల....." అన్నారు ఒమర్ ఖయ్యాం ఆయనకి లోకమంతా ఒక పెద్ద ధర్మసత్రంగా తోచింది.

అలాగే శ్రీమతి తారకేశ్వరి సిన్హాకు కాంగ్రెసు సంస్థే ఒక ధర్మసత్రంగా కనబడుతున్నది రకరకాలవారు వస్తూవుంటారు, పోతూ వుంటారు. ఎప్పుడు చూచినా కాంగ్రెసు సత్రంలో కావలసినంత సందడి.

కాంగ్రెసు సిద్ధాంతాలతో సంబంధం లేదు ప్రజాసేవతో అసలే ప్రమేయం లేదు

ఎన్నికలలో పోటీచేయడానికి టిక్కెట్టు ఇస్తామంటే కొందరు లోపలే వుంటారు లేకపోతే బయటికిపోతారు

గెలిస్తే వుంటారు లేకపోతే నిష్క్రమిస్తారు. గెలిచిన తర్వాత మంత్రిపదవు లిస్తే వుంటారు. లేకపోతే విచారా ఎత్తివేస్తారు. వెళ్ళిపోయిన తర్వాతకూడా తిరిగి పదవి ఇస్తామంటే మళ్ళీవచ్చి విచారా పరుస్తారు

అయితే పదవులమీద దురాశలేని బుద్ధిమంతులు అసలే లేరని కాదు కొందరుంటారు. వారికి పదవి కంటె ధనం ముఖ్యం జేబులు నిండే ఏర్పాటు వుంటేచాలు. లోపల వుంటారు లేకపోతే చలే జావ్!

శ్రీమతి తారకేశ్వరి అన్నట్టు కాంగ్రెసును "ధర్మశాల" అంటారో, "అధర్మశాల" అంటారో మీ ఇష్టం!

శ్రీ సుధీర్ ఘోష్ - గాంధీజీ దూత

అలజడులేమి కొదవ! మనదేశంలో రోజు రోజు ఎక్కడో ఒకచోట ఏదో అలజడి చెలరేగుతూనే వుంటుంది. అయితే, పుస్తకాల కారణంగా ఇవి ప్రారంభం కావడం చాలా చెడ్డది.

ఇటీవల కాలంలో రెండుసార్లు మాత్రమే పుస్తకాలు మనదేశంలో అలజడికి కారణమైనాయి. వాటిలో మొదటి పుస్తకం-1959లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్రాసిన "ఇండియా విన్స్ ఫ్రీడమ్". రెండవది-కొన్ని నెలల క్రితం లెఫ్టినెంట్ జనరల్ బి. ఎమ్. కౌల్ ప్రచురించిన "ది అన్‌టోల్డ్ స్టోరీ" వెలువడిన వెంటనే ఈ రెండు పుస్తకాలు రెండు తుపానులను రేపినవని చెప్పడంలో అత్యుక్తి లేదు.

వాటితో పోలిచగలిగేది శ్రీ సుధీర్ ఘోష్ వ్రాసిన "గాంధీస్ ఎమిసరీ". ఇది వెలువడి అప్పుడే రెండు, మూడు నెలలు కావస్తున్నా. ఎందువల్లనో ఇది ప్రజాదృష్టిని ఏమంతగా ఆకర్షించలేదు. పెక్కు విధాల వెనుకటి ఆ రెండు పుస్తకాలలో కంటె దీనిలోనే హెచ్చుగా "తుపాకి మందు" దట్టించి వున్నది. అయినా, ఇంతవరకు ప్రేలుడు సంభవించకపోవడం మామట్టుకు మాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

★

మౌలానా అజాద్ వలె, జనరల్ కౌల్ వలె శ్రీ ఘోష్ సుప్రసిద్ధుడు కాకపోవచ్చు గాని, అనామక వ్యక్తి సయితం కాదు, గాంధీజీకి ఆయన అంతే వాసి! సర్దార్ పటేల్‌కు సన్నిహితుడు. మనదేశం నుంచి బ్రిటిష్‌వారి నిష్క్రమణకు సంబంధించిన కీలక ఘట్టాలలో గాంధీజీ తన అంతరంగిక సందేశహరుడిగా ("దూత"గా) శ్రీ ఘోష్‌ను వినియోగించుకున్నారు. ఈ సన్నివేశాలలో వి.ఆర్ (ఇప్పుడు లార్డ్), అట్లీ, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, లార్డ్ పెథిక్ లారెన్స్ ప్రభృతులకు (గాంధీజీకి వలెనే) శ్రీ ఘోష్ సన్నిహితుడు కాగలిగాడు. ఆ సన్నిహితత్వమే నాటి బ్రిటిష్ మంత్రివర్గం రాయబారవర్గానికి, కాంగ్రెసుకు మధ్య జరిగిన రాయబారాలలో కొన్ని ప్రతిష్టంభనం విపత్తికి ఎంతగానో తోడ్పడింది.

ఆ తర్వాతకూడా శ్రీ సుధీర్ ఘోష్ ప్రజాహిత జీవనం నుంచి పైకొలగలేదు. పంజాబ్ కాందీశీకులకు పునరావాస కల్పనకై ఒక విశిష్టమైన పథకాన్ని సూచించి, దాని ప్రకారం పరిదాబాద్ పారిశ్రామిక నగరాన్ని సృష్టించిన ఘనత ఆయనదే. మన ఉక్కు కర్మాగారాలలో పనిచేసేవారికి విదేశాలలో సాంకేతిక శిక్షణ సందర్భంలో ఆయన సాధించిన విజయమైనా అల్పమైంది కాదు.

ఇంతేకాక, రాజ్యసభ సభ్యుడుగా ఆయన ఎప్పుడు ప్రసంగించినా (చాలా చెదురుగానే ఆయన ప్రసంగిస్తూ వుండేవాడు) చిన్న పెద్ద అలజడి పేస్తూ వుండేవి. ఉదాహరణకు రాజ్యసభలో ఆయన చేసిన చిట్టచివరి ముఖ్య ప్రసంగం 1962లో మన పరిహద్దులపై చైనా మిటడి జరిపినప్పుడు నాటి మన ప్రధాని పండిత నెహ్రూ, అమెరికా నౌకా సహాయాన్ని అర్థించారా, లేదా అనే చర్చ చెలరేగడానికి కారణభూతమైంది.

ఇట్టి చర్చలు మరెన్నింటికో శ్రీ సుధీర్ ఘోష్ రచన ఆస్కారాన్ని కల్పిస్తున్నది. గతాన్ని గురించి మాత్రమేకాక, వర్తమానాన్ని గురించి కూడా అనేక వివాదాస్పద విషయాలను అది పేర్కొంటున్నది. ఈ వివాదాలలో పాల్గొనడానికి శ్రీ ఘోష్ ఈనాడు లేకపోవడం లోటుపాటుయం. తన గ్రంథం వెలువడకముందే ఆయన అకాల మరణం చెందాడు.

కాలధర్మం చెందినప్పటికి శ్రీ ఘోష్ వయస్సు ఇంచుమించు యాభై సంవత్సరాలు మాత్రమే! ఏనో కొన్ని లక్ష్యాలను పెట్టుకుని. వాటికి అనుగుణంగా జీవించడానికి ప్రయత్నంచేసిన వ్యక్తి శ్రీ ఘోష్. జీవితంలో పెక్కు పర్యాయాలు అలక్ష్యాలకు విమూకాలు తప్పకపోవడమే ఆయన అకాల మరణానికి కారణం కావచ్చు.

★

శ్రీ సుధీర్ ఘోష్‌కు ఆయన బ్రతుకు త్రోవలో తగిలిన అన్ని ఎదురుదెబ్బలు ఇంచుమించు పండిత జవహర్‌లాల్ నెహ్రూ మూలంగానే. తమ ప్రవృత్తులలోని వైరుధ్యాలవల్లనే కావచ్చు. దాదాపు తొలి పరిచయం నాటినుంచి కూడా పండిత నెహ్రూ శ్రీ ఘోష్ పట్ల నైముఖ్యాన్ని చూపడం తటస్థించింది. ఒక సన్నివేశంలో శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌తో శ్రీ ఘోష్ సంభాషించడం నెహ్రూకు, ఘోష్‌కుమధ్య దూరాన్ని మరింత పెంచింది.

అయితే. శ్రీ ఘోష్ పట్ల నెహ్రూ విద్వేషంలో రవ్వంతగా ప్రేమాభిమానాలు కూడా మిళితమై వుండేవి. నెహ్రూతో తన సంబంధ బాంధవ్యాలను "లవ్-హేట్ సంబంధ బాంధవ్యాలుగా శ్రీ ఘోష్ వ్యంగంగా అభివర్ణించాడు.

★

శ్రీ ఘోష్‌పట్ల అతిస్వల్పంగానే కావచ్చుగాని ప్రేమాభిమానాలు తన మన్నంతునే రెండుసార్లు ఆయనను నెహ్రూ దగ్గరకు తీశారు. ముఖ్యంగా మొదటిసారి-పరిదాబాద్ నిర్మాణ సందర్భంలో - శ్రీ ఘోష్‌కు నెహ్రూ ప్రోత్సాహ ప్రోద్బలాలు విశేషంగా లభించాయి కాని, ఆ పక్షం పట్ల అమెరికా ప్రదర్శించిన ఆసక్తి శ్రీ ఘోష్‌ను పండిట్ నెహ్రూకు తిరిగి దూరం చేసింది.

★

గాంధీజీ అంతేవాసులలో, సర్దార్ పటేల్ సన్నిహితులలో పండిట్ నెహ్రూతో కలిసి పని చేయలేకపోయిన వారిలో శ్రీ ఘోష్ మొదటి వారు కాదు! పట్టచివరివారు సయితం కాదు. ఇందుకు తేవలం నెహ్రూనే బాధ్యుడిచేయడం న్యాయం కాదుగాని, ఒకటి మాత్రం నిశ్చయం. గాంధీకీవలె, అంత కంటె తక్కువ స్థాయిలో సర్దార్ పటేల్‌వలె. మానవ ప్రవృత్తికి విలువ కట్టడంలో నెహ్రూ దక్షుడు కాదు పైపై మెరుగులను చూచి ఆయన భ్రమపడేవాడు. తన మాటలకు లోకం వేసే వారి మాయలో తరచు తేలికగా పడిపోతూ వుండేవాడు. జాతీయ రంగంలో షేక్ అబ్దుల్లా, కృష్ణమీనన్ మొదలుకొని, అంతర్జాతీయ రంగంలో చౌ-ఎన్-లై, సుకర్నో, నాసర్‌ల వరకు వ్యక్తుల విషయమైనా నెహ్రూ వేసినవి తప్పు అంచనాలే!

మానవ ప్రవృత్తిని నెహ్రూ సరిగా అర్థంచేసుకోలేదని, వ్యక్తులకు సరిగా విలువ కట్టలేదని ఘోష్ చేసిన విమర్శను గాంధీజీ పయితం కాదనలేదట అయితే "నెహ్రూను మించి ఉన్నత లక్ష్య ప్రేరితుడు మన నాయకులలో మరెవ రున్నారు?" అని గాంధీజీ ప్రశ్నించారట. అందుకు శ్రీ ఘోష్ వలె మన మైనా చెప్పగల ప్రత్యుత్తరం లేదు.

★

పండిట్ నెహ్రూతో కలసి పని చేయలేకపోయిన వ్యక్తి కాబట్టి, ఆయనపై శ్రీ ఘోష్ మాత్సర్యం కొద్దీ ఏవో విందులు చేయడానికి ప్రయత్నించినట్టు మనం భావించ నక్కరలేదు; అట్టి భావనతో శ్రీ ఘోష్ గ్రంథాన్ని త్రోసిపుచ్చనక్కరలేదు కూడా. ఇటీవలి మన దేశ చరిత్రలో తెర వెనక జరిగిన అనేక ముఖ్య సంఘటనలపై శ్రీ ఘోష్ వెలుగును ప్రసరింపజేస్తున్నారు. పైగా, తను వ్రాసిన ప్రతి విషయానికి వ్రాతమూలకమైన ఆధారాలను (ముఖ్యంగా లేఖల రూపంలో) ఆయన చూపిస్తున్నారు కూడా.

నవభారత చరిత్రకారులు విస్మృతికంగా, ప్రశాంతంగా పరిశీలించవలసిన అనేక ముఖ్యాంశాలు శ్రీ ఘోష్ గ్రంథంలో వున్నాయి. మౌలానా అజాద్ తన పుస్తకంలో వ్రాసిన వివాదాస్పద విషయాలను గురించి ఒక నిర్ణయానికి రావడానికి ముఖ్యంగా ఈ గ్రంథం తోడ్పడుతుంది.

బ్రిటిష్ ప్రభుత్వం పంపించిన రాయబార వర్గం ("క్యాబినెట్ మిషన్") ప్రతిపాదించిన పథకాన్ని (ఇండియాకు రాజ్యాధికారాన్ని అప్పగించడానికై అది ప్రతిపాదించిన పథకాన్ని) కాంగ్రెసు ఆమోదించిన తర్వాత కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించిన పండిట్ నెహ్రూ ఆ పథకాన్ని రాజ్యాంగ పరిషత్తు ద్వారా పరిరంచే హక్కును కాంగ్రెసు అట్టిపెట్టుకున్నదని ఆయన (నెహ్రూ) చేసిన పత్రికా ప్రకటన మన దేశ విభజనను అనివార్యం చేసిందని మౌలానాఅజాద్ తన గ్రంథంలో మూచించడం జరిగింది. శ్రీ ఘోష్ ఈ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం ప్రత్యేకించి గమనార్హం.

కాగా, ఈ సందర్భంలో మౌలానా అజాద్ తన ప్రవర్తనలోని కొన్ని అవక తవకలను మళ్ళీ పెట్టినట్టు శ్రీ ఘోష్ గ్రంథం పేర్కొంటున్నది.

ఉదాహరణకు ఒక సన్నివేశంలో మౌలానా అజాద్ ఎన్ని అబద్ధం చెప్పి, గాంధీజీని నొప్పించడం జరిగింది, మరొక సందర్భంలో కాంగ్రెసు అధిష్ఠాన వర్గంలోని తన సన్నిహితులతో చెప్పకుండా నాటి వైస్రాయి లార్డ్ వేవెల్‌కు ఒక హామీ నివ్వడం జరిగింది.

కాబ్కాలిక జాతీయ ప్రభుత్వంలో తాను చేరితే ముస్లింలీగు చేరకపోవచ్చునన్న నమ్మకంతో కాబోలు, తాను దానిలో చేరబోనని మౌలానా అజాద్ లార్డ్ వేవెల్ పేర లేఖవ్రాసి, ఆ విషయాన్ని గాంధి, నెహ్రూ, పటేల్ ప్రభృతులకు చెప్పనే లేదు. కాను పిగా కాబ్కాలిక ప్రభుత్వంలో చేరాలని గాంధీజీ పట్టుపట్టినప్పుడు పయితం వేవెల్ పేర తన లేఖ వ్రాసినట్టు ఆయన బయటపెట్టలేదు. తర్వాత "ఇండియా విన్స్ ఫ్రీడం" అనే తన గ్రంథంలో అప్పుడు కాబ్కాలిక ప్రభుత్వంలో తాను చేరకపోవడం పొరపాటుగా మౌలానా అజాద్ అంగీకరించినా, తాను పూర్తిగా నమ్మిన ఒక సహచరుడు తనతో మనసిచ్చి వ్యవహరించక పోవడం, పైగా అన్యకాలు పలకడం, అప్పటిలో గాంధీజీకి ఎంతో మనోవ్యథ కలిగించింది.

ఇదివరలో మనకు తెలియని ఇట్టి విషయాలు మరెన్నో శ్రీ సుధీర్ ఘోష్ గ్రంథం ద్వారా వెల్లడౌతున్నాయి, ఉదాహరణకు లార్డు వేవెల్‌కు తెలియకుండా ఇప్పటి రాష్ట్రపతి భవనం వెనక తోటలో గాంధీజీతో క్రిప్స్, పెథిక్-లారెన్స్‌ల రహస్య మంతనాల వివరణ దీనిలో వున్నది. రాయబారాలతో ప్రతిష్టంభనకు తొలగించడానికై బిలాగైనా వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొనాలని తాత్రయంపడిన పెథిక్-లారెన్స్ ధిల్లీని గాలించి, చివరికి ఆయన సుగోల్ పోస్టాఫీసువద్ద (ఎద్దుడుగా ఆయన కాదులి వస్తుందగా) కలవేయడం ప్రసక్తి దీనిలో వున్నది. దీనిలో గల విశేషాలన్నింటిని వివరించడం ఇక్కడ మాకు సాధ్యం కాదుకాబట్టి, మేము చెప్పవలసింది చెప్పగలిగింది. ఇదే ప్రజాదృష్టిని ఎంతగా నైనా ఆకర్షించవలసిన ప్రమాణ అని మాత్రమే!

★

గాంధీజీ నిర్యాణానంతరం, సర్దార్ పటేల్ కాలధర్మం తర్వాత, తనకు సలహా చెప్పగలవాడు లేక పోయినందున శ్రీ సుధీర్ ఘోష్ కొన్ని పొరపాట్లు చేసి వుండవచ్చు. తన శక్తికి మించిన కార్యభారాన్ని తనపై వేసుకొనడానికి ఆయన తన చివరి రోజులలో ఆయన సాహసించి వుండవచ్చు. ఏమైనా, మేము ముందే చెప్పినట్టు, కొన్ని లక్ష్యాలను పెట్టుకొని, వాటికి అనుగుణంగా జీవించడానికి ఆయన ప్రయత్నించాడు. ఆరంభంగాలు ఎన్నో తప్పక పోయినా, ఆయనది వృథా జీవితం కాదు. ఏవో కొన్ని లక్ష్యాలకై చిత్తశుద్ధితో కృషి చేయడంలోనే - సాఫల్యాలలో సమీపించలేకుండా - ఏ జీవితానికైనా చరితార్థత.

Gandhi's Emissary by Sudhir Ghosh. Rupa & Co. 15, Bankim Chatterji St., Calcutta-12.

Rs. 35/-

నేపాల్ సైన్యం ఆధునికీకరణకు చర్యలు

పార్లమెంట్‌లో రాజుమహేంద్ర ప్రకటన

ఖాట్మండూ జూన్ 26— నేపాల్‌లో శాంతి భద్రతలను కాపాడే బిమిత్తం సైన్యాన్ని, పోలీసుదళాన్ని ఆధునికీకరణ చేయాలని నిశ్చయం చేయాలని, తాను వంకర్పించినట్టు రాజుమహేంద్ర నిన్న పార్లమెంటులో చెప్పాడు.

శాంతి భద్రతలను కాపాడడానికి ఎన్.సి.సి.ని విస్తరించవలసిన అవసరం వున్నట్టు తెలియజేశాడు. వాటిని క్రమానుగతంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టగలమని ఆయన తెలిపాడు.

అహమ్మదాబాద్‌లో విద్యార్థుల హర్తాళ్

ట్యూషన్‌ఫీజు హెచ్చింపుకు నిరసనగా

అహమ్మదాబాద్, జూన్ 26— అహమ్మదాబాద్ నగరంలోని కళాశాలలకు చెందిన 20వేల మందికి పైగా విద్యార్థులు ట్యూషన్‌ఫీజు హెచ్చింపుకు నిరసనగా నేడు హర్తాళ్ జరిపారు. విద్యార్థుల ట్యూషన్‌ఫీజు హెచ్చింపు వ్యతిరేక కార్యావరణ సంఘం పిలుపు పై ఈ హర్తాళ్ జరిగింది.

రెండు కళాశాలలవద్ద రాళ్ళు విసరిన సంఘటనలు జరిగినట్టు తెలుస్తున్నది. రాళ్ళు విసరడంవల్ల ఒక కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్‌కు, వలంటీరు నిర్వింధికి స్వల్పమైన గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది.

ఒక కళాశాలవద్ద విద్యార్థులు కిటికీలు, బల్లలు కొట్టి వాటికి నిప్పు పెట్టారట. కాలేజ్ టెలిఫోన్ తీగలను కూడా తెగగొట్టారు.

ముదినిపాలిట అమ్మార్గం నుంచి బస్సు సర్వీసును నిలుపు చేసింది.

"ఘెరావ్" లకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రోత్సాహం

ఎ. ఐ. సి. సిలో పంజాబు సభ్యుడు దర్బారాసింగ్ ఆరోపణ

న్యూఢిల్లీ, జూన్ 26— దేశంలో కొన్ని రాజకీయశక్తుల ఆధిపత్యానికి మార్గాన్ని సుగమం చేయడానికి "ఘెరావ్"లను సృష్టిస్తున్నట్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని పంజాబ్ కాంగ్రెసు నాయకుడు కన్న ఇక్కడ ఆరోపించాడు.

ఎ.ఐ.సి.సిలో "ఘెరావ్‌లు" తీర్మానాన్ని ప్రవేశపెడుతూ వాటిని సృష్టించుతున్నవారిపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోలేదని శ్రీ దర్బారా సింగ్ అన్నాడు. వాస్తవంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులే తమపార్టీ ఎత్తుగడల కొరకు "ఘెరావ్" అనే మాటను సృష్టించారని ఆయన అన్నాడు.

"ఘెరావ్" ఉద్యమానికి పశ్చిమ బెంగాల్‌ను ఎన్నుకోవడం కాకతాళీయంగా జరిగింది కాదని ఆయన అన్నాడు. ఈరాష్ట్రం ఇండియాలో భౌగోళికంగా అతి కీలకమైనదని ఆయన అన్నాడు.

(చైనాకు సమీపంలో ఉండడం) ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో 242 ఘెరావ్‌లు వ్యవస్థీకరించబడ్డాయని ఆయన అన్నాడు కొన్ని సందర్భాలలో హత్యలుకూడా జరిగాయని ఆయన అన్నాడు. రాష్ట్రం అరాజకం ప్రబలిందని. పోలీసులు తోక్యం చేసుకోడానికి అనుమతి నిరాకరించబడిందని ఆయన అన్నాడు.

కార్మికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ యల్.యన్ మిశ్రా ఈ తీర్మానాన్ని బలపరుస్తూ "ఘెరావ్" లకు ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి ఎట్టి సంబంధం లేదని. ఈ "ఘెరావ్" లను సాగనిస్తే ప్రజాస్వామిక సిద్ధాంతాలను కూకటి వ్రేళ్ళతో పెకలించివేయగలవని ఆయన అన్నారు.

"ఇండియాతో పాకిస్తాన్ సంప్రతించుటయుక్తం"

పాక్ విదేశాంగ మంత్రి శ్రీ షరీదా ప్రకటన

రావల్పిండి, జూన్ 26— కాశ్మీర్ సమస్యను గురించి సంప్రతింపులు జరపడానికి ఢిల్లీ సిద్ధంగా లేనప్పుడు ఇండియా పాకిస్తాన్ల మధ్య ఏ స్థాయిలో నైనా చర్చలు జరపడంలో ఉజ్జత ఏమి వున్నదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షరీఫుద్దీన్ పీర్జాదా ప్రశ్నించినట్టు నేడిక్కడ ఒక అధికార ప్రకటనలో చెప్పబడింది.

ఈ ప్రకటనలో పీర్జాదా జూన్ 16వ తేదీన ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లాకు వ్రాసినలేఖ. మే 1వ తేదీన శ్రీ చాగ్లా పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి పంపిన లేఖ విడుదల చేయబడ్డాయి.

ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాశ్మీర్ సమస్యను గురించి చర్చించవలసిందే ఏమీ లేదని చేసిన ప్రకటనను కూడా దీంట్లో ప్రస్తావించడం జరిగింది.

ఈ ఉభయ దేశాల మధ్య సంప్రతింపులు జరగాలనే ఉద్దేశంతో ఆ ప్రకటన చేయబడ లేదని శ్రీ పీర్జాదా అన్నాడు.

పశ్చిమ బెంగాల్ కొత్త బడ్జెట్

18.20 కోట్ల లోటు

కలకత్తా, జూన్ 26— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో నేడు ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు 1967 - 68 బడ్జెట్టు అంచనాలను ప్రతిపాదించారు.

రెవెన్యూ ఖాతాలో 18.20 కోట్ల లోటు కలుపుకొని మొత్తం మీద 36.41 కోట్ల లోటు వున్నట్టు ఈ అంచనాలు తెల్పుతున్నాయి.

అసెంబ్లీ బడ్జెటు సమావేశం నేడు ప్రారంభమైనది.

శ్రీ బాసు తన ప్రసంగంలో బడ్జెటు లోటును భర్తీ చేయడానికి ఈ సంవత్సరం అదనపు పన్నులను విధించవలసిన అవసరం వున్నట్టు తెలియజేశారు. వాటిని క్రమానుగతంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టగలమని ఆయన తెలిపారు.

శ్రీ చాగ్లా కియరో సందర్శన

కియరో జూన్ 26— ఇండియా విదేశాంగమంత్రి శ్రీ ఎం.సి.చాగ్లా న్యూయార్కు నుంచి ఇండియాకు తిరిగి వెళ్ళేటప్పుడు కియరోలో ఆగవచ్చునని నేడు "అల్ అహ్రామ్" పత్రిక ప్రకటించింది.

శ్రీ చాగ్లా ప్రస్తుతం పశ్చిమ ఆసియా పరిస్థితిపై కొనసాగుతున్న జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాలలో పాల్గొంటున్నారు.

బిళ్ళారి: సౌందర్యాన్ని పెంపొందించుకోవలసిందే కూరలు, ఎండు ఎక్కువగా ఆహారంలోకి తీసుకోవలసినవి. ప్రత్యేకించి ఆడకూతురులు శరీరధర్మాయనుగుణంగా రూపొందించగలవని మొన్న ఇక్కడ జరిగిన సభలో మైసూరు హార్టికల్చరల్ డైరెక్టర్ డాక్టరు ఎం. హెచ్. మరిగౌడ చెప్పారు.

పశ్చిమ కోస్తా నౌకాదళ మహావీరుడు స్వర్గీయుడైన విమారిక్కాడి పరమోచిత స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి కారిబట్ జానియర్ ఛాంబర్ నిశ్చయించింది

పెత్తందారు

"అలవాటైన పని"

బాబూ! సినిమాలు ప్రభుత్వం తీసుకుంటే
ఊరు, చెప్పు!
మరి... మరి.. నక్షత్రాలు గుర్తుస్వాతంత్ర్యాలూ అవి చెయ్యాలిగ

నాగార్జున సాగర్ రెండవ దశ

మహారాష్ట్ర అభ్యంతరం

బొంబాయి జూన్ 26 — నాగార్జున సాగర్ డాం రేడియల్ గేట్ల ఎత్తును పెంచడానికి ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వవద్దని కేంద్రప్రభుత్వానికి మహారాష్ట్ర విజ్ఞప్తి చేసింది.

డాం ఎత్తును పెంచడం వల్ల మహారాష్ట్రలో వి ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవరోధకరం కాగలదని మహారాష్ట్ర పేర్కొంటుంది.

మహారాష్ట్ర శాసనసభలో నీటి పారుదల మంత్రి శ్రీ ఎస్. బి. దావన్ పై విషయాన్ని వివరిస్తూ, రేడియల్ గేట్ల ఎత్తును పెంచడం వలన పాతికేళ్ళు దాటిన దశ నిర్మాణాన్ని ప్రారంభించడమేనని, దీనికి కేంద్ర అనుమతి ఇవ్వవుండబోదని అన్నారు.

శ్రీ ఎస్. ఎమ్ ఏంటో కాంగ్ అటెన్షన్ కోటీసుకు శ్రీ దావన్ జవాబిస్తూ, పైవిధంగా జెప్పారు.

గోదావరినుంచి కృష్ణానదికి ఎంత నీరును తరలించవచ్చును అన్న అంశంపై అంతరాలు వస్తూ అవుతేకాని, ప్రాజెక్టు ద్వితీయ దశ నిర్మాణానికి మంజూరు ఇవ్వబోమని కేంద్ర మాజీ సిటీపారుదల శాఖ మంత్రి 1963 మార్చి 13 వ తేదీన లోకసభలో ప్రకటించారని శ్రీ దావన్ చెప్పారు.

అహ్మదాబాద్‌లో ప్రశాంతత

అహ్మదాబాద్, జూన్ 26 — అహ్మదాబాద్‌లో ప్రశాంత పరిస్థితి నెలకొన్నదని రాష్ట్రప్రభుత్వం వేట మధ్యాహ్నం ఒక ప్రకటన చేసింది.

అంతకు ముందు జీ. తతీయావసంత కార్యాలయం భవనంపైన ఓరియంటల్ భవనం పైన పాఠశాలకి విద్యాలయంపైన విద్యార్థులు రాళ్ళు రువ్వారని ఈ ప్రకటన తెలిపింది

హెచ్. కె. ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్, లెక్చరర్లపైన రౌడీలు రాళ్లు రువ్వారు.

ముగ్గురిపై బస్సులో కొట్టినంటికి గాజు అద్దాలు పగిలిపోయాయి.

కృష్ణా పిలిమాహాల్ వద్ద ఒక పోస్టల్ బ్యాక్సు అటకాయించి కిటికీలు తలుపులను ధ్వంసం చేశారు

రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగిన తర్వాత ఎల్ రోడ్డు, గాంధీరోడ్డు యానిపర్సిటీ ప్రాంతాలలో ముగ్గురిపై బస్సుల రాకపోకలు ఆగిపోయాయి కావి, మధ్యాహ్నం తర్వాత బస్సుల రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి

కసూర్ కాల్వ పొడవునా పాకిస్తాన్‌చే రక్షణ దుర్గాల నిర్మాణం

—లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 26—

ఇచ్ఛోగిల్ కాల్వ పొడవునా కటినట్టుగా, కసూర్ కాల్వవెంట కూడా పాకిస్తాన్ రక్షణ దుర్గాలను నిర్మిస్తున్నట్టు రక్షణ శాఖలో మంత్రి శ్రీ భగత్ నేడు లోకసభలో చెప్పారు.

భారత, పాకిస్తాన్ పరిహద్దు పొడవునా నిర్మిస్తున్న సైనిక స్థావరాల విషయాన్ని ప్రభుత్వం గమనిస్తూనే వున్నదని, తన రక్షణ ప్రణాళికలో వీటి విషయాన్ని పరిశీలిస్తున్నదని అయన చెప్పారు.

నిక్కం. భూటాన్‌ల పరిహద్దులో చైనా కొత్త రోడ్డును నిర్మిస్తున్నట్టు, ఇప్పుడున్న రోడ్లను బాగుచేస్తున్నట్టు ఈ పరిణామాల విషయాన్ని కూడా జాగ్రత్తగా చూస్తున్నట్టు మంత్రి చెప్పారు.

"పాకిస్తాన్"కు కొత్త శబ్దార్థం

న్యూఢిల్లీ, జూన్ 26— ఇటీవల తిరిగి అచ్చు అయిన ఆక్స్‌ఫర్డు నిఘంటువులో పాకిస్తాన్‌కు ఇచ్చిన శబ్దార్థాన్ని సవరించాలని రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు లోకసభ సభ్యులకు సూచించారు.

శ్రీ ఎ.బి. వాజపాయి, మరి కొందరు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి, నిఘంటువులో ఈక్రింది శబ్దార్థాన్ని ఇచ్చిన విషయాన్ని ధృవీకరించారు.

"పి అనగా పంజాబ్ అని, "ఎ" అనగా ఆఫ్ఘనీ పరిహద్దులని, "కె" అనగా కాశ్మీర్ అని, "ఇస్తాన్" ముస్లింలు ఎక్కువగా గల బెలూచిస్తాన్ ప్రాంతాలని ఆక్స్‌ఫర్డు నిఘంటువులో చెప్పారు.

ఈ శబ్దార్థం అవహేళనతో కూడివున్నదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

మనం దాని విషయంలో శ్రద్ధ చూపడం అనవసరమని, దానిని కొట్టివేయాలని అయన పేర్కొన్నారు.

లండన్‌లోని ఇండియన్ హైకమిషన్ కార్యాలయంవారు ప్రచురణ కర్తలకు వ్రాశారని, వారు నిర్వివరణకి, శబ్దార్థాన్ని తేడా వున్నదని చెప్పారని మంత్రి వివరించారు.

ఫిలిం పరిశ్రమ జాతీయకరణ

ఆచరణ సాధ్యంకాదని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ జూన్ 26— ఫిలిం పరిశ్రమ జాతీయ కరణ విషయాన్ని ప్రభుత్వం అన్ని కోణాలనుంచి పరిశీలించి. దానిని జాతీయంచేయడం అఖిలణీయమా తమేగాక ఆచరణసాధ్యం కూడా కానే కర్దయాని కి వచ్చినదని సమాచార శాఖ డిప్యూటీ మంత్రి నందినీ శతపతి లోకసభలో తెలియజేశారు.

ప్రేమ కథలు ఆధారంగా ప్రస్తుతం నిర్మిస్తున్న చిత్రాలకు ఉదాహరణ: దేశభక్తి, త్యాగగుణాలను ప్రేరేపించే చలన చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందా అని శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ అడిగారు.

శీలావృద్ధి తోడ్పడే చలన చిత్రాల నిర్మాణాన్ని ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తునే వున్నదని. ఇలాంటి చిత్రాలకు ఇండియా ఫిలిం ఫైనాన్స్ సంస్థ ఆర్థిక సహాయం చెస్తున్నదని శ్రీమతి శతపతి చెప్పారు.

హైదరాబాద్‌లో వృద్ధుని హత్య

హైదరాబాద్, జూన్ 26 — నిన్న రాత్రి సైఫాబాద్‌లోని ఒక ఇంటిలో దొంగతనం చేసేందుకు ఇంటి యజమానిని నోటిలో గుడ్డలుకుక్కి గొంతు నులిపి హంతకులను గురించి పోలీసులకు ఇంత వరకు ఏ ఆచూకీ దొరికినట్టులేదు.

హతుడు శ్రీ మొహమ్మద్ దూ 85 సంవత్సరాల వృద్ధుడు. అతని ఒకే ఒక కుమార్తె వివాహం అయిన తరువాత వొంటరిగానే గడుపుతూ, లక్డికాపూల్ పోలీసు స్టేషన్ పెనుకన్ వున్న తన విశాల భవనంలో క్రింది భాగాన్ని, పైఅంతస్తులో ఒక భాగాన్ని అద్దెలకుఇచ్చి మరొక భాగంలో తాను వుంటున్నాడు. ఆ అవరణలోనే మరొక అయిదారు కుటుంబాలవారు నివసిస్తున్నారు.

సైఫాబాద్ బస్‌స్టాప్ ప్రక్కనే "ప్రణాళికా ప్రాంతీయ ప్రచారశాఖ కార్యాలయం" వుండన్న ఈ భవనం ఇటు సచివాలయానికి అటు పోలీసు ఐ జి. పి. ఇతర పోలీసు కార్యాలయాలకు సుమారు ఫర్లాంగ్ దూరంలోనే వున్నది.

నగర నేర ఎఫ్‌గానికి చెందిన ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజమల్లారెడ్డి ఆయన బృందం ఐ. సి. పి. శ్రీ వేంకట్రాంరెడ్డి ఎర్యవేక్షణలో కేసు విచారణ జరుపుతున్నారు.

రాజ్యసభ

జులై 24 న తిరిగి సమావేశం

న్యూఢిల్లీ. జూన్ 26— జులై 24 వ తేదీన రాజ్యసభ సమావేశం కాగలదని తెలుస్తున్నది.

రాజ్యసభ సమావేశాలు ఆగస్టు మూడవ వారం వరకు జరగగలవని తెలుస్తున్నది.

కార్మిక మంత్రిపద్దుకు రజకుల తరఫున రాయబారవర్గం

హైదరాబాద్, జూన్ 26— ఇక్కడి మున్సిపల్ ధోబీఘాట్‌కు చెందిన 100 మంది దాకలివారి తరఫున ఒక రాయబారవర్గం వారు కార్మికమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని విన్న సందర్శించి, ధోబీఘాట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్న కొంతమంది వ్యక్తుల నుంచి తమను రక్షించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ రజక వృత్తిసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బల్లా నరేందు ఈ రాయబార వర్గానికి నాయకత్వం వహించారు.

బహిష్కృత హైదరాబాద్ రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రామస్వామికూడా ఈ సందర్భంలో కార్మిక మంత్రిని కలుసుకున్నారు.

విజిలెన్స్ కమిషనర్ శ్రీ శేషాచలపతి

హైదరాబాద్, జూన్ 26— విజిలెన్స్ కమిషనర్ శ్రీ శేషాచలపతి మూడేళ్ళ సర్వీసు అనంతరం నేడు రిటైర్ అయినారు. మరొకరిని ఈ స్థానంలో నియమించేంత వరకు ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ కె. ఎస్. జనంతరామన్ ఈ పదవీ బాధ్యతలను నిర్వహిస్తారు.

చిత్రాల సెన్సారింగ్‌లో ప్రధానమైనదేమిటి?

న్యూఢిల్లీ, జూన్ 26—చిత్రాల సెన్సారింగ్‌లో ముఖ్యమైనది ఏమిటి? ఒకటి, రెండు సీన్స్‌ను కత్తిరించడం కాదని. మొత్తం చిత్రం సమూహంపై ఎట్టి ప్రభావాన్ని కలుగజేస్తున్నది అనేది ప్రధానమని లోకసభ అందనాల సంఘం నిర్వచించినది.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య నేడు సభకు ఫిలిమ్ సెన్సార్ బోర్డుపై నివేదికను సమర్పించారు.

చిత్రాల సెన్సారింగ్‌కు కొన్ని సాంఘిక ప్రమాణాలుండాలని. యువకులపై ఉన్మాదపూరిత భావాల ప్రభావం కలుగకుండా వుండేవిధంగా సెన్సార్ షిప్ వుండాలని ఆ నివేదికలో సూచించడం జరిగినది.

విద్యార్థులు. కార్మికవర్గం చిత్రాలను అధికంగా చూడడం జరుగుతున్నదని, వారిపై సాంఘిక వ్యవస్థను దెబ్బతీసే భావాల ప్రభావం పడకుండా చర్యగైకొనాలని. అంతేగాని ఒకటి. రెండు ఉద్వేగపూరిత భాగాలను కత్తిరించడం కాదని ఆ నివేదికలో సూచించడం జరిగినది.

"వయోజనులకు" ఉద్దేశించిన చిత్రాలను 21 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే చూడాలనే అంశ పరిధించాలని, 18 సంవత్సరాల వయస్సు గల యువకులపై ఉద్వేగపూరిత భావాలు చెరగని ముద్రను వేయగలవని నివేదికలో పేర్కొన్నారు.

ఇండొనీసియాపై చైనా ఆరోపణ

టోక్యో, జూన్ 25 — తైపేలో ఇటీవల తన వాణిజ్య కార్యాలయాన్ని నెలకొల్పడం ద్వారా తైవాన్ యులపై ఇండోనీసియా కొత్త కవ్వింపు చర్యకు పాల్పడినట్టు నేడు చైనా ఆరోపించింది.

ఇండోనీసియా పీకింగ్ ప్రభుత్వాన్ని గుర్తిస్తున్నది. పోర్మోజాతో దౌత్య సంబంధాలకూడా లేవు.

ఇండోనీసియా కొత్త నాయకులు చైనాతో సంబంధాలను విచ్ఛేద మొనర్చడానికి యత్నిస్తున్నట్టు న్యూచైనా వార్తా సంస్థ నిందించింది.

జోర్డాన్ రాజు హుస్సేన్ న్యూయార్క్ పయనం

అమ్మాన్, జూన్ 25— జోర్డాన్ రాజు హుస్సేన్ బహ్యరాజ్యవమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశంలో పాల్గొనడానికి నిన్న న్యూయార్క్ వెళ్లారు. ఆయన బహుశా ప్రెసిడెంట్ జాన్సన్‌ను కూడా కలుసుకొనవచ్చు.

రాజు హుస్సేన్ న్యూయార్క్‌లో మూడు-నాల్గు రోజులు వుండవచ్చును. అయన వ్యవదేశానికి తిరిగి వచ్చే సమయంలో పారిస్‌లో ఆగి, ప్రెసిడెంట్ దిగోల్‌తో సమావేశం జరపవచ్చునని అధికారవర్గాలు తెలియజేశాయి.

"బలప్రయోగంతో సరిహద్దులమార్పు విధానాన్ని ఇండియా ఆమోదించదు"

—శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 25—

బల ప్రయోగంద్వారా సరిహద్దులను మార్చివేసే విధానాన్ని ఇండియా ఆమోదించ జాలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు

ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ఇతరులు ఏమన్నప్పటికీ ఏమనుకున్నప్పటికీ అంతర్జాతీయ సమస్యల పరియంలో ఇండియా ఎప్పుడూ స్వతంత్ర వైఖరినే అనుసరించిన దని వివరించేశారు.

పశ్చిమ ఎసియాలో ఇటీవల ఏర్పడిన సంక్షోభం గురించి ప్రస్తావించి, ఇండియా పై కొంతమంది ఎంత దుష్ప్రచారం చేసినప్పటికీ పశ్చిమ ఆసియా సమస్యపై ఇండియా స్వతంత్రమైన వైఖరినే అవలంబించినదని పేర్కొన్నారు. ఇండియా వైఖరిని ప్రశంసించినవారు కూడా లేకపోలేదని ఆమె చెప్పారు.

పశ్చిమ ఆసియా సంక్షోభంపై మొదట్లో కొంతమంది ఏమన్నప్పటికీ, యుద్ధని స్తరణకు పాల్పడినది ఎవ్వరు అన్న అంశంపై మనం చెప్పినది నిజమైనట్టు ఎత్తిమదేశాల లోని సన్నివేశాలలో ఎదిన వార్తలు, ఇటీవలి సంఘటనలు రుజువు చేశాయని ఆమె వివరించారు.

యుద్ధం జరిగిన, యుద్ధంజరిగే అవకాశాలు వున్న ప్రాంతంలో శాంతి సంస్థాపన జరగాలని ఇండియా కాంక్షిస్తున్నదని ఆమె తెలిపారు.

"తన దురాక్రమణ పరిధులను అల్లాగ అట్టిపెట్టుకోవాలని చూచే ఏదేశం విధానాన్నైనా ఇండియా ఆమోదించ జాలదు" అని ఆమె స్పష్టీకరించారు.

ఇండియా అలినిధానం సవ్యమైన విధానమేనని ఆమె పునరుద్ఘాటించారు. ఈ విధానంవల్ల ఏ ఒక్క కూటంలోను చేరకుండా స్వతంత్రమైన నిర్ణయాలు చేయడానికి ఇండియాకు వీలుకల్గిందని ఆమె చెప్పారు.

ప్రస్తుతం యుద్ధం జోరుగా సాగుతున్న సమయంలో ఏర్పడిన ఈ కూటాలు అని రాజకీయమైనవైనా, సైనిక రీత్యా ఏర్పడినవైనా ఇప్పుడు విచ్ఛిన్న మవుతున్నాయన్నారు.

ఇండియా తన స్వాతంత్ర్యానికి తిలోదకాలిచ్చి ఏ కూటంలోనైనా చేరడమంత విషాదకరమైన పరిస్థితి మరొకటి వుండబోదని శ్రీమతి ఇందిరాగాంధి ఎత్తిచూపించారు.

ఒక్కొక్కప్పుడు తాత్కాలిక విజయాలు దీర్ఘకాలపు ఇబ్బందులకు దారితీస్తాయని, ఆ సమస్యలు ఏ రూపంలో తలెత్తుతాయో అల్లాగే మనం వాటిని ఎదుర్కొంటామని ఆమె చెప్పారు.

వియత్నాంలో శాంతి చర్చలకు అమెరికా విజ్ఞప్తి

హానోయ్, పోలెండ్ కమ్యూనిస్టుపార్టీల విమర్శ

వార్సా, జూన్ 26 — ముందు షరతులు లేకుండా వియత్నాం సమస్యపై శాంతి సంధానాలు జరగాలన్న ప్రెసిడెంట్ జాన్సన్ విజ్ఞప్తిని ఉత్తరవియత్నాం, పోలెండ్ కమ్యూనిస్టు నాయకులు ఖండించారు.

హానోయ్ గత వారం రెండు పక్షాలు జరిపిన చర్చలలో అమెరికా ప్రతిపాదన ప్రపంచ ప్రజలను పెడత్రోవ పట్టించడానికి ఉద్దేశించినట్టిదని వారు విమర్శించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పోలెండు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గం హానోయ్ నుంచి తిరిగివచ్చిన తర్వాత విడుదలచేసిన ప్రకటనలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆ ప్రతినిధివర్గం స్వదేశం తిరిగి వస్తూ సూస్కోలో ఆగి పోలెండ్ ఉద్యోగులతోను కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నెవ్‌తోను చర్చలు జరిపారు.

పశ్చిమబెంగాల్ ప్రతిపక్ష సభ్యుల సత్యాగ్రహం

కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.ల నిర్ణయం

కలకత్తా, జూన్ 26—పశ్చిమబెంగాల్ అసెంబ్లీలోని ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు నేటి రాత్రి నుంచి అసెంబ్లీ భవనంలోనే వుండిపోవాలని. సత్యాగ్రహం చేయాలని నిర్ణయించారు.

సభ్యులు సభలోకి ప్రవేశించడం, సభ నుంచి బయటికి వెళ్ళడానికి సంబంధించిన హక్కుల విషయంలో జోక్యం కలుగజేసుకొన్నందుకు నిరసనగా ఈ చర్యను తలపెట్టారు.

కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీ విజయసింగ్‌నహార్ ఈ విషయం అసెంబ్లీలో ప్రకటించారు. శాసనసమాజపు చైర్మన్ కారును జనసమూహం అటకాయించినదని ఈ చర్యను ఉప ముఖ్యమంత్రి ప్రోత్సహించారని అయన ఆరోపించారు.

కాంగ్రెసు ప్రదర్శకులకు, ఐక్యసంఘటన ప్రదర్శకులకుమధ్య జరిగిన సంఘర్షణ సందర్భంలో కాంగ్రెసు ప్రదర్శకుల వద్దగల కమ్యూనిస్టు వ్యతిరేక నినాదాలుగల అట్టలను, మాస్కోను, రెడ్‌గార్డ్సును నిరసించే పోస్టర్లను నాశనంచేయడం జరిగినది.

"ఘెరావ్" ఉద్యమం పరాకాష్ఠ

కలకత్తా, జూన్ 26— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ నేడు గంటకుపైగా "ఘెరావ్" కింద వున్నది.

ఐక్య సంఘటనను సమర్థించే జన సమూహం అసెంబ్లీని చుట్టముట్టారు ఇటీవల ఐక్యసంఘటన నుంచి వెళ్ళిపోయిన అయిదుగురు సభ్యులు తమ ముందుకు రావాలని ప్రదర్శకులు కోరారు.

అసెంబ్లీ బడ్జెటు సమావేశం ప్రారంభం కాగానే శాసనసభ మూడు ముఖ్య ద్వారాలవద్ద జనసమూహం గుమికూడి రాకపోకలను స్తంభింపచేశారు. శాసన సభలోకి ఎవరిని ప్రవేశించనీయలేదు.

అదేవిధంగా బయటికి కూడా ఎవరినీ రానీయలేదు.

ఐక్యసంఘటనను సమర్థించేవారికి, కాంగ్రెసు అనుయాయులకు మధ్య సంఘర్షణ జరిగినది. కాంగ్రెసు అనుయాయులు అసెంబ్లీ పశ్చిమ ముఖద్వారం వద్దకు ఊరేగింపుగా వచ్చారు. కమ్యూనిస్టులను, బంగ్లా కాంగ్రెసును విమర్శిస్తూ వారు నినాదాలు చేశారు.

ఈ సంఘర్షణలో ఒక పోలీసుతోసహా ముగ్గురు గాయపడ్డారు.

ఈ సమస్యపై అసెంబ్లీలో కాంగ్రెసు ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. ఎన్. దాస్ గుప్త హక్కుల సమస్యను లేవనెత్తారు.

ప్రతిపక్ష సభ్యులు సభలోకి ప్రవేశించకుండా, నిరోధించడం జరుగుతున్నదని, వారి విధుల నిర్వహణకు అంతరాయం ఏర్పడినదని అయన వాదించారు.

స్పీకర్ ఈ సమస్యను హక్కుల సంఘానికి నివేదించారు.

సభను వాయిదా వేయాలని కూడా కాంగ్రెసు సభ్యులు సూచించారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు గుమిగూడిన జనసమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, అసెంబ్లీ కార్యక్రమాల నిర్వహణకు అంతరాయం కలుగజేయరాదని విజ్ఞప్తిచేశారు.

రాజమండ్రి సైకిల్ స్టోర్స్ యజమానిపై కేసు కొట్టివేత

రాజమండ్రి, జూన్ 26— 1966 సంవత్సరం డిసెంబరి నెలలో రిక్షాపైరను అధిక ధరకు అమ్మాడనే ఆరోపణపై ప్రత్యేక నేర నిరోధక పోలీసు శాఖచే అరెస్టుచేయబడిన శ్రీ రామచంద్ర సైకిల్ స్టోర్స్ ప్రొప్రయిటర్ వడాల రామిరెడ్డి కేసును రాజమండ్రి ఫస్టు క్లాసు మునిసిఫ్ మాజిస్ట్రేట్ శ్రీ వి. నీలాద్రిరావు కొట్టివేశారు.

రామిరెడ్డి పైకును హెచ్చుధరకు అమ్మినట్టుగా రుజువు చేయడానికి సరియైన సాక్ష్యాధారాన్ని ప్రాసిక్యూషన్ చూపలేక పోయింది.

ప్రజాభిమానం పొందడం ద్వారా కాంగ్రెసు పునరుజ్జీవనానికి కృషి

బూటకపు సభ్యత్వాన్ని నిరోధించాలని ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాని హెచ్చరిక

సంస్థాగత వ్యవహారాలు, ఘెరావ్‌లు, అంతర్జాతీయ సమస్యలపై తీర్మానాల ఆమోదం

న్యూఢిల్లీ జూన్ 25—

కాంగ్రెస్ జాతికంతటికి ప్రాతినిధ్యం వహించే సంస్థగా తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటూ, పూర్వవైభవ ప్రజాభిమానాన్ని సంపాదించుకొనడానికి కృషి చేయాలని నిర్ణయించిన పిదప ఎ. ఐ. సి. సి. మూడు రోజుల సమావేశాలు నేడు ముగిశాయి.

కాంగ్రెసులో బూటకపు సభ్యత్వాన్ని నిర్మూలించకపోతే సంస్థ పతనం తప్పదని. ప్రధాని కాంగ్రెసు సంస్థాగత వ్యవహారాల తీర్మానంపై ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఘెరావ్‌లను విమర్శిస్తూ ఎ. ఐ. సి. సి నేడు తీర్మానాన్ని ఆమోదించింది.

పునర్నిర్మింపబడిన పంజాబ్, హరియానా, హిమాచల్ ప్రదేశ్‌లలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ఏర్పరచడానికై కాంగ్రెస్ నియమావళి సవరణను నేటి సమావేశంలో ఆమోదించారు.

ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వివిధ రాష్ట్రాలలో సంభవించిన పరాజయాలకు ఎ. ఐ. సి. సి. సభ్యులు నాయకత్వాన్ని విమర్శించారు. ఎన్నికల అనంతర అర్థిక రాజకీయ విధానాలు. సంస్థ వ్యవస్థా పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాలపై తీర్మానాలు ఈ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆమోదింపబడినవి.

ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంభవించిన పరాజయాలు బాధాకరమైనవేనని, ఐతే ఇవి అకస్మాత్తుగా వచ్చిన పరిణామాలు కావని. సంస్థలో బలహీనతలు క్రమంగా పేరుకొనిపోయాయని, నేటికైనా పరిస్థితుల తీవ్రతను మనం గమనించామా లేదా అని ప్రధాని ప్రశ్నించారు. ఈ సమావేశం కూడా పూర్వపు ఇతర సమావేశాలవలె కేవలం చర్చలు తీర్మానాలతో లాంఛనంగా ముగిసినట్లు తలవరాదని అన్నారు.

ఎ. ఐ. సి. సి. మున్ముందు ఉపయోగకరమైన చర్చలు జరుపడానికి గ్రూపులుగా సమావేశం కావాలని. నాయకుల కార్యకర్తల మధ్య ఏకాభిప్రాయం కుదరాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు జిల్లా కాంగ్రెస్ కమిటీలు కూడా ఇదేవిధంగా చర్చలను జరుపాలని ప్రధాని శ్రీమతి గాంధి కోరారు.

కాంగ్రెస్‌కు సుశిక్షితులైన కార్యకర్తలు వుండాలని. బూటకపు సభ్యత్వాన్ని మానుకోవాలని లేకుంటే కాంగ్రెసు పతనం కాగలదని ప్రధాని హెచ్చరించారు.

దీర్ఘచర్చ అనంతరం ఎ. ఐ. సి. సి. కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించింది. దీనిలో ఎన్నికలలో సంభవించిన పరాజయాల ప్రస్తావన ప్రధాని శ్రోతల్యంపై చేర్చబడింది. ఏ తీర్మానాలైనా ఆనధికార పరిణామలను ముందుగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నివేదించాలని ఎ. ఐ. సి. సి. అంగీకరించింది. ఈ తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ జి. ఎల్. నందా సమాధానమిస్తూ పార్టీ విధానాలను, ప్రజలకుచేసే వాగ్దానాలను సమర్థంగా అమలుపరచడానికి తగిన వ్యవస్థను ఏర్పరచడం అవసరమని సూచించారు.

ఎ. ఐ. సి. సి. ఘెరావ్‌లను ప్రజాస్వామిక వ్యతిరేకమైనవిగా ఖండిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. కొందరు సభ్యులు ఈ తీర్మానం కార్మిక సంఘాలు చట్టబద్ధమైన ఆందోళన జరపకుండా నిరోధించడానికి ఉద్దేశింపబడిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేయగా, మరికొందరు యజమానుల కార్మిక వ్యతిరేక విధానాలే ఘెరావ్‌ల వంటి ఆందోళనకు కారణమవుతున్నాయని భావించారు. ఘెరావ్‌లకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెసు కార్మికసమస్యలపట్ల అధిక అసక్తిని కనబరచాలని కొందరు సభ్యులు కోరారు.

ఘెరావ్‌లను నిరసించే తీర్మానికి వ్యతిరేకంగా ముత్తం ముగురు మాత్రమే ఓటు చేశారు.

అధ్యక్షస్థానంనుంచి అంతర్జాతీయ వ్యవహారాలపై ప్రతిపాదించిన తీర్మానం ఎట్టి చర్చలేకుండానే ఆమోదింపబడింది.

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం

అంతర్జాతీయ వ్యవహారాలపై అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆమోదించిన తీర్మానం పశ్చిమ ఆసియా సంక్షోభంపై ప్రభుత్వ విధానాన్ని ఇలపరిచింది. బలప్రయోగంద్వారా సరిహద్దుల మార్పిడి కూడదని ఇతర విధానాల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని ఈ తీర్మానం సూచిస్తున్నది.

పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్, అరబ్ రాజ్యాలమధ్య ప్రజ్వలిల్లిన యుద్ధంవల్ల నిరాశ్రయులైన సన్నిహితుల వేలాది కుటుంబాలపట్ల ఈ తీర్మానం సానుభూతి తెలిపింది. సమితి తీర్మానాల ననుసరించి ఈ కాందిశీకులకు పునరావాసం జరగాలని దీనిలో కోరబడింది.

చైనా వరీక్షించిన హైడ్రోజన్ బాంబును వ్రస్తూ ఆంతర్జాతీయంగాను ప్రధానంగా భారతదేశానికి ఇది పెద్దసమస్యని ప్రపంచ రాజ్యాలు అభిప్రాయాన్ని కాదని చైనా అణు బాంబు ప్రయోగాలు జరుపుతున్నదని ఈ తీర్మానంలో పేర్కొనడం జరిగింది. అణ్వాయుధవ్యాప్తి నిరోధ ఒప్పందంలో అణ్వాయుధాలులేని రాజ్యాల ప్రయోజనాల రక్షణకు తగు ఏర్పాట్లు చేయాలని అణు నిరాయుధీకరణకు ఈ ఒప్పందం మార్గాన్ని సుగమంచేయాలని ఈ తీర్మానంలో పేర్కొనడమైంది.

వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకోర్కెపై పార్టీసభ్యులను చేర్పించేవ్యవధిమరొకనెలకు పొడిగించడమైందని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాధిక్ అలి తెలిపారు.

ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ. జూన్ 25—

కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేసి, 1920 ఆ ప్రాంతాలలో దానికివున్న ప్రజాభిమానాన్ని తిరిగి సంపాదించడానికి ఉత్సాహంతో ధైర్యంతో కృషి చేయవలసిందిగా కాంగ్రెసు కార్యకర్తలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తిచేశారు.

సంస్థాగత వ్యవహారాలపై తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ, "అటువంటి సంస్థ (ఉద్యమంకాదు) మనకు ఇప్పుడు కావాలి. కాంగ్రెసు అధికారంలో లేని రాష్ట్రాలలో ఇది మరింత అత్యవసరమైనది" అని అన్నారు.

తీవ్రంగా వాదోపవాదాలు జరిగినతర్వాత "ప్రజాతంత్రమూలను పృష్ఠించడంపై మీ దృష్టిని కేంద్రీకరించండి. నిర్మాణాత్మకమైన, హుందాలో కూడిన ప్రాతను వహించండి. జీవన సరళిలో హుందాగా, సంయమంతో వ్యవహరించండి" అని శ్రీమతి ఇందిరా గాంధి పలహా ఇవ్వగానే పతికులు హర్షధ్వానాలు చేశారు.

"కాంగ్రెస్ వాదులు కలిసికట్టుగా కృషి చేయాలి. నీవు నేను అన్న భావంతో పని చేయకూడదు. మనం అన్న భావంతో పని చేయాలి. అప్పుడే ప్రధానమైన సమస్యలను మనం పరిష్కరించ గల్గుతాము," అని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

గత మూడు రోజులుగా జరిగిన చర్చల సారాన్ని అన్యాపదేశంగా ప్రస్తావిస్తూ కాంగ్రెసుపార్టీలో ఐక్యత, క్రమశిక్షణవుండ వలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు. ఇలా అంటే అసలు విమర్శలు చేయకూడదని తన భావం కాదని ఆమె చెప్పారు.

పార్టీలో బృందాలే వుండాలని అన్నట్టు కొన్నిసార్లు కాంగ్రెసు వాదులు ప్రవర్తిస్తూ వుంటారని, ఇది మంచిదికాదని ఆమె పేర్కొన్నారు.

సంసదు పటిష్టం చేయడానికి ఇష్టపూర్వకమైనచేతురని ప్రదేశ్ కాంగ్రెసు, జిల్లా కాంగ్రెసుల నాయకులను తాను ప్రశ్నించగోరుతున్నానని ఆమె అన్నారు.

ఎ. ఐ. సి. సి సమావేశాలలో బాలమణుల అవసరాలనుగురించి, మహాత్మా గాంధి చూపట్టిన విధంగురించి మాట్లాడారని, ఇది చాలా బాగుందేకాని ఇందుకు సమిత్తం కొత్త పనులు చేయడానికి వారు సిద్ధంగా లేరా అని ఆమె అడిగారు.

"కాంగ్రెసుకు ప్రజాభిమానాన్ని మహాత్మాగాంధి సంపాదించి పెట్టారు. కాని కాంగ్రెసు వాదులు దానిని విడనాడుతున్నారా? ఇందుకు ఒక్కవ్యక్తినే నిందించాలా. లేక చాలామందిని నిందించాలా? పాతసభ్యులైన మనం అంతా ఈ నిందను మోయవలసి వుంటుంది," అని ఆమె వివరించారు.

ఎ. ఐ. సి. సి. కార్యక్రమాలపాలసు గురించి శ్రీమతి గాంధి

పడ్‌గోర్నీ, నాసర్ చర్చలు విఫలమైనవా?

పెక్కు సమస్యలపై వారిరువురిమధ్య ఏకీభావం కుదరలేదని అల్ అహ్రం వెల్లడి

కయిరో జూన్ 26 —

అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్, ప్రెసిడెంట్ పడ్‌గోర్నీలు పెక్కు అంశాలపై ఏకాభిప్రాయానికి రాలేక పోయినారని అల్ అహ్రం పత్రిక నిన్న వెల్లడించింది.

అరబ్ రిపబ్లిక్ - సోవియెట్ యూనియన్‌ల మధ్య చర్చలు కొనసాగుతున్నవి. ఈ చర్చలపై గ్లాస్‌బరో శిఖరాగ్ర చర్చల ప్రభావం పడగలదని ఆ పత్రిక పేర్కొన్నది. జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రభావంకూడా దీనిపైఆధారపడి వుండగలదని అల్ అహ్రం పేర్కొన్నది.

పడ్‌గోర్నీ పర్యటనం బయలుదేరిన సందర్భంలో వెలువడిన ప్రకటనలో నిర్దిష్టమైన ఒప్పందం ఏదీ కుదిరినట్లు పేర్కొనలేదు.

గ్లాస్‌బరో సమావేశంలో పశ్చిమ ఆసియా సంక్షోభంపై ప్రధాని కోసిగిన్ తన సైనికి అవలంబించినట్లు వార్తలు వచ్చినవి. ఈ వార్తలు ఇజ్రాయెల్ ప్రధాని లెవీ ఎష్కోల్ ద్వారా తెలియవచ్చినదని తమ న్యూయార్క్ విలేకరి పంపిన వార్తను కూడా ఆ పత్రిక ప్రచురించింది.

ఇజ్రాయెల్‌లో పోరాటంలో అరబ్ రిపబ్లిక్ తప్పిదాలు సోవియట్ విలేకరి విమర్శ

మాస్కో, జూన్ 26— ఇజ్రాయెల్ పోరాటం సందర్భంలో అరబ్ రిపబ్లిక్ సైనికంగా తప్పులు చేసినదని సోవియెట్ విలేకరి నిన్న బహిరంగంగా విమర్శించారు.

అమెరికా వైమానిక దళం చేసిన పొరపాట్లు దురాక్రమణ దారు సైనిక విజయానికి కారణమని "ఓగోన్యా" అనే వార పత్రిక కయిరో విలేకరి విమర్శించారు.

ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడు అరబ్ రిపబ్లిక్ వైమానిక స్థావరాలలో గస్తీ ఏమీ లేదని ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన విమాన మొకటి జూన్ 25 వ తేదీ రాత్రి మినహాయింపు విమానాశ్రయంలో దిగుతూ వుండగా స్వల్పప్రమాదానికి లోనైనట్టు మద్రాసు వార్త.

రక్షణ మంత్రిత్వశాఖ

ఎక్స్‌ప్లోజీవ్స్ రిసర్చి అండ్ డెవలప్‌మెంటు లాబరేటరి

కిర్కి/పూనా-3

కావలెను

1. నలుగురు జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రేడ్ I పెద్దూడ్డు కులములు మరియు అభ్యర్థులకు ఉద్యోగముల రిజర్వు చేయబడినది జీతం రూ 210-10-290-15-320-యిబి-15-425/- అర్హతలు: రిజర్వు చేయబడిన 2. ఉద్యోగములకు రసాయనశాస్త్రంలో యం.యస్.సి. డిగ్రీ. రిజర్వు చేయబడిన ఉద్యోగములకు: ఒక ఉద్యోగమునకు 3సంవత్సరముల ఎలక్ట్రానిక్స్/రేడియో యింజనీరింగు కోర్సులో డిప్లొమా 2 వ ఉద్యోగమునకు మాథమాటిక్సులో యం. యస్.సి. డిగ్రీ.

2. మూడు జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రే-II. పెద్దూడ్డు కులములకు 2 మరియు పెద్దూడ్డు జాతుల అభ్యర్థులకు/రిజర్వు చేయబడినది జీతం: రూ 150.5. 160.8-240.యిబి.8-280 - 10 - 300/- అర్హతలు బి.యస్.సి రసాయన శాస్త్రంలో కనీసం పెక్కండుకాలు.

తగిన అభ్యర్థులు దొరకనియెడల రిజర్వుడు పోస్టులు రిజర్వు చేయబడినట్లు భావింపబడును. ఎన్నికైన అభ్యర్థులు భారత దేశంలో ఎచ్చటికైనను ట్రాన్స్ఫరు చేయుటకు మరియు ఫీల్డు సర్వీసుకు పంపబడుటకు వీలున్నది. ప్రత్యేకముగా అర్హులయిన అభ్యర్థులకు ఎక్కువ జీతంతో ప్రారంభించుటకు అవకాశమున్నది. కేంద్ర ప్రభుత్వరేట్లపై మామూలు అలవెన్సులు జీతంతోపాటు యుండును. ప్రభుత్వం ఎకామిడేషన్ లభ్యముకాదు.

అన్ని ఉద్యోగములు శాశ్వతికం. కాని రిజర్వుడు ఉద్యోగములు రెండు సంవత్సరములు తర్వాత పర్మనెంటు చేయబడుదురు. రెండు ఉద్యోగములకు వయస్సు: 18-35 పంబులు (షెడ్యూడ్డు కులము / జాతుల అభ్యర్థికి 5సంబులు సడలింపబడును) దరఖాస్తులలో 1. పేరు & చిరునామా 2. జన్మించిన తేది & స్థలము. 3. జాతీయత 4. చేసిన లేదా చేయుచున్న ఉద్యోగము. యజమానుల పేరు.ఉద్యోగము చేసిన కాలము మరియు సంపాదించిన జీతము. ఎలిమెన్సులు విస్తా 5. శిక్షణ మరియు అనుభవం. 6. విద్యార్హతలు. 7. షెడ్యూడ్డు కులము/జాతికి చెందినవారా? 8. రైల్వే ఉద్యోగి పేరుల విస్తా సెర్టిఫికెట్లు మరియు సర్టిఫికెట్లతో దైరక్టరు. ఎక్స్‌ప్లోజీవ్స్ రిసర్చి మరియు డెవలప్‌మెంటు లాబరేటరి. కిర్కి-/పూనా-3కు పంపవలెను. ఇప్పటికే ఉద్యోగము చేయుచున్నవారు స్వకీయ మార్గముద్వారా పంపవలెను. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారా పంపబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. దరఖాస్తులు 17-7-67 వ తేదీనాటికి చేరవలెను.

రూల్యుకనుగుణంగా. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు టి.ఎ చెల్లింపబడును. JAVP-683(68)/67.

"ఇజ్రాయెల్‌కు బ్రిటన్, అమెరికాలు సహాయం చేశాయి"

నాసర్ ఆరోపణ

కయిరో, జూన్ 26— పశ్చిమ ఆసియాలో ఇటీవల జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్‌కు సాంకేతికమైన, సైనికమైన, సహాయాన్ని బ్రిటన్, అమెరికాలు అందజేశాయని ఐక్య అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ నిన్న ఇక్కడ చెప్పారు.

సూడాన్ సుప్రీం కౌన్సిల్ అధ్యక్షుడు ఇస్మాయిల్ అల్ అజూరికి పంపిన సందేశంలో నాసర్ పై ఆరోపణలు చేశారు. ఈజిప్షియన్, సూడానీస్ ప్రజలమధ్యఐక్యతమైన సౌభ్రాతృత్వం వర్ధిల్లడానికి కృషి చేస్తానని నాసర్ ఈ సందేశంలో ప్రతిజ్ఞచేశారు.

"ఆకస్మికదాడి" అనే యుద్ధతంత్రాన్ని ఈజిప్టు సేనలపైఇజ్రాయెల్ ప్రయోగించినప్పుడు, ఇజ్రాయెల్ ఒక తెరవెంటదివని, ఈ తెరవెనుక దురాక్రమణ పూరితమైన సామ్రాజ్యవాద శక్తులు అయిన అమెరికా, బ్రిటన్‌లు దాగుకొని వున్నాయని నాసర్ ఖండించారు.

ప్రధాని కోసిగిన్

న్యూయార్క్, జూన్ 26— సోవియెట్ ప్రధాని కోసిగిన్ భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 9.30 గంటలకు ఇక్కడి నుంచి మాస్కో బయలుదేరి వెళ్ళగలరని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

ప్రధాని కోసిగిన్ తొమ్మిది రోజులక్రితం ఇక్కడకు వచ్చారు.

జోర్డాన్ రాజుహుస్సేన్ న్యూయార్క్ రాక

పశ్చిమ ఆసియా సమస్యపై వివిధదేశాల ప్రతినిధులతో చర్చలు

న్యూయార్క్, జూన్ 26— పశ్చిమ ఆసియా సంక్షోభాన్ని తర్చించడానికి జరుగుతున్న జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి జోర్డాన్ రాజు హుస్సేన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయన నిన్న ఇక్కడ విదేశీ దౌత్యోద్యోగులతో విస్తారంగా చర్చలు జరిపారు.

జోర్డాన్ రాజు నేడు సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తారు.

ఇటలీ దేశంగల మంత్రి మింటాన్ వన్ పాసీ, అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫౌజీతో ఆయన చర్చలు జరపవలసి వున్నదని జోర్డాన్ ఉద్యోగి ఒకరు చెప్పారు.

గ్లాస్‌బరో శిఖరాగ్ర సభపై చైనా విమర్శ

టోక్యో, జూన్ 26 — అమెరికా సోవియెట్ శిఖరాగ్ర సభపై చైనా తన విమర్శలను కొనసాగిస్తూనే వున్నది.

నానాటికి పెరుగుతున్న అమెరికా సోవియెట్ లాలూచి,వియత్నాం యుద్ధంలో అమెరికా సామ్రాజ్య వాదులను ఓటమి నుంచి తప్పించగలదని నవచైనా వార్తాసంస్థ విమర్శించింది.

అమెరికా సామ్రాజ్య వాదులతో లాలూచి పడడానికి సమాన దాడులను విరామం అనే మిషతో వియత్నాం ప్రజలను మోసగించడానికి సోవియెట్ ప్రధాని కోసిగిన్ యత్నిస్తున్నారని ఆ వార్తాసంస్థ ఆరోపించింది.

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు. వారు ఒకగంటముందే విమానాశ్రయానికి వచ్చారు. వారు ఇండియా వ్యతిరేక వివాదాలు చేశారు.

వారు మావో గ్రంథాలను ప్రదర్శించారు.

నేపాల్‌లోని చైనా రాయబారి అందరి కంటె ముందుగా విమానాశ్రయానికి వచ్చారు.

నేపాల్ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం ఖట్మండూలో అన్ని విదేశ రాయబార కార్యాలయాలకు ఒక విజ్ఞప్తిచేస్తూ, నేపాలీ మిత్రదేశాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపరాదని హెచ్చరించింది. కాని ఈ ఆదేశాలకి విరుద్ధంగా చైనీయులు మొన్న, నిన్న కూడా ఇండియావ్యతిరేక ప్రదర్శనలు సాగించారు.

తన ఆదేశాన్ని బుద్ధిపూర్వకంగా అతిక్రమించడాన్ని నేపాలీ ప్రభుత్వం తీవ్రమైన విషయంగా భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితేతం ప్రదర్శనలు జరిగినప్పుడు ఒక్క పోలీసుకూడా విమానాశ్రయం దాయలకు రాలేదు

సూడాన్‌లో స్థిరపడిన ఒక భారతీయ కుటుంబం ఇటీవల స్వదేశాన్నిచూచి వెళ్ళడానికి న్యూఢిల్లీ వచ్చినప్పుడు వారితో ముచ్చటిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి.

"ఇజ్రాయెల్ దురాక్రమణను సమితి ఖండించాలి"

న్యూయార్క్‌లో కోసిగిన్ పునరుద్ఘాటన

పశ్చిమ ఆసియాలో శాంతిసాధనకు టెల్ అవీవ్ సేనల ఉపసంహరణ అత్యంత ప్రధానమైనదని వివరణ

న్యూయార్క్, జూన్ 26—

ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండించాలని, యుద్ధ విరమణ శ్రేణులను సేనలను ఉపసంహరించు కొనవలసినదిగా ఆదేశాన్ని కోరాలని సోవియెట్ ప్రధాని కోసిగిన్ తిరిగి ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తిచేశారు.

ఆయన నిన్న రాత్రి ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఒక ప్రకటన చేస్తూ సేనల ఉపసంహరణ ఈ పరిక్షోభం పరిష్కారానికి తొలిచర్య అని. ఇది జరగకుండా యుద్ధం తిరిగి ప్రజ్వరిల్లబోదనే హామీ పుండబోదని కోసిగిన్ స్పష్టం చేశారు.

ఈ పత్రికా గోష్ఠికి ప్రపంచంలో అన్ని దేశాల విలేకరులు హాజరైనారు.

గ్లాస్‌బరో నుంచి తిరిగివచ్చిన వెంటనే పత్రికలవారితో మాట్లాడుతూ ఎశి మఆసియా సమస్య పరిష్కారానికి అనుసరింపవలసిన మార్గంపై అరబ్ రాజ్యాల అభిప్రాయాలను తాను తెలుసుకొనగలిగానని అన్నారు.

అరబ్ రాజ్యాల ప్రతినిధులతో చర్చలు జరిగిన తర్వాత శాంతిపథంవైపు పురోగమించడానికి యుద్ధవిరమణ శ్రేణులకు ఇజ్రాయెల్ సేనల ఉపసంహరించుకోవడం అవసరమన్న విషయం స్పష్టమైనదని కోసిగిన్ అన్నారు.

సేనల ఉపసంహరణ అత్యంత ప్రధానమైనదని, మొత్తం సమస్య పరిష్కారానికి ఇరుదలు మాచించిన పతిపాదనలు ఈ ప్రాథమిక సమస్యపరిష్కారానికి దారితీయబోవని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణ జరిగిన తర్వాత తదితర సమస్యలను గురించి భద్రతా సంఘం పరిశీలించాలని కోసిగిన్ ఉద్ఘాటించారు.

వియత్నాం సమస్య

వియత్నాం సమస్యను గురించి కోసిగిన్ ప్రస్తావిస్తూ అమెరికా వారు తమ సేనలను ఉపసంహరించుకొనే వరకు అక్కడ పోరాటం ముగియబోదని స్పష్టం చేశారు.

ఆగ్నేయాసియాలో అమెరికన్‌లు "దురాక్రమణదారు"లని ఆయన పేర్కొన్నారు.

వియత్నాంలో అమెరికా జోక్యాన్ని ప్రపంచంలో అభ్యుదయ శక్తులందరూ ఖండిస్తున్నప్పటికి, పోరాటానికి స్వస్తి చెప్పాలని అన్ని దేశాలు కోరుతున్నప్పటికి వియత్నాం ప్రజలపై అమెరికా దురాక్రమణను కొనసాగిస్తూనే వున్నదని సోవియెట్ ప్రధాని విమర్శించారు.

దురాక్రమణదారుడు అమెరికా నుంచి పైదొలగి వరకు పోరాటం ముగియబోదని ఆయన అన్నారు, వియత్నాం ప్రజల న్యాయసమ్మతమైన కోర్కెల సాధనకు ప్రపంచంలో అభ్యుదయ నాయకులందరు తోడ్పడగలరని కోసిగిన్ ఉద్ఘాటించారు.

చిన్న దేశమైన వియత్నాం అమెరికాపై "న్యాయబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు. వియత్నాం గెలుపొందగలదనే రష్యా విశ్వసిస్తున్నదని కూడా కోసిగిన్ తెలియజేశారు.

శిఖరాగ్రసభపై వ్యాఖ్య

ప్రెసిడెంటు జాన్సన్‌తో తన సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ "పెక్కుఅంతర్జాతీయ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొన్నామని అన్నారు.

పశ్చిమ ఆసియా సమస్యపై తమ, తమ అభిప్రాయాలను తెలియజేసుకొన్నామని, యుద్ధవిరమణ శ్రేణులను ఇజ్రాయెల్ ఉపసంహరించుకొనాలని సోవియెట్ యూనియన్ కోరుతున్నదని చెప్పారు.

పశ్చిమ ఆసియాలో శాంతినెలకొనడంద్వారా దానికి ఇది అత్యంత ప్రధానమైన చర్య అని ఆయన అన్నారు.

వియత్నాం సమస్య విషయంలో రెండు దేశాల మధ్య తీవ్రవిభేదాలుకలవని ఈసమావేశంలో స్పష్టమైనదని ఆయన అన్నారు.

మహాగుజరాత్ జనతా పరిషత్తు

500 మంది సభ్యులు సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరిక

అహ్మదాబాద్, జూన్ 26— మహాగుజరాత్ జనతా పరిషత్తు మాజీసభ్యులు 500 మంది నేడు సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరారు.

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధుమీమాయే ప్రసంగించిన ఒకసభలో ఈ పార్టీలో మార్పిడి జరిగింది.

ఎస్. ఎస్. పి. లో చేరిన 500 మందిలోను కొనసభ్యులు శ్రీ పాల్టివాలా వంటి ప్రముఖులు, కి మంది మునిసిపల్ కార్పొరేటర్‌లు వున్నారు. వీరు శ్రీ మధుమీమాయే సమక్షంలోను, మిగతా వారు అనంతరం ఎస్. ఎస్. పి. లో చేరారు.

మహా గుజరాత్ జనతా పరిషత్తుకు చెందిన మరొక 500 మంది సభ్యులు నేటిలోగా ఎస్. ఎస్. పి. లో చేరగలరని శ్రీ పాల్టివాలా తెలిపారు.

కాంగ్రెసు మహాసభ

మహారాష్ట్రలో జనవరిలో జరుగుతుందని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 26— భారత జాతీయ కాంగ్రెసు వచ్చే మహాసభ జనవరిలో మహారాష్ట్రలో జరుగుతుంది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ సాదిక్ అలి నిన్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో పై విషయాన్ని తెలుపుతూ కాంగ్రెసు వచ్చే మహాసభను మహారాష్ట్రలో జరపాలన్న మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థనను అంగీకరించినట్లు ప్రకటించాడు.

మహాసభ జరిగే ప్రదేశాన్ని, తేదీని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు నిర్ణయిస్తుంది.

ఎ. ఐ. సి. సి సమావేశం పోపల్‌లో జరుగుతుందని శ్రీ సాదిక్ అలి ప్రకటించారు.

మైసూరు "విధాన సౌధ ఘెరావ్" ప్రదర్శనలు

రాళ్లు విసరిన సమూహంపై పోలీసుల లాఠీచార్జీ, అరెస్టు

బెంగుళూరు, జూన్ 26—

మైసూరు బ్యాంకి సర్కిల్‌వద్ద రాళ్లు విసరుతున్న సమూహాన్ని చెదరగొట్టడానికి బెంగుళూరు పోలీసులు నేటి సాయంత్రం లాఠీచార్జి జరిపారు ఈ సమూహంలో విద్యార్థులుకూడా పెక్కుమంది వున్నారు.

"విధాన సౌధ చలో" ప్రదర్శకులకు నాయకత్వం వహించడానికి ఈ సర్కిల్ వద్దకు పౌర సమితి నాయకుడు శ్రీ కె. ఎం. నాగన్న రావడంతో పరిస్థితి విషమించింది.

ఆయనను మరికొందరు ప్రదర్శకులను పోలీసులు అరెస్టుచేసి పోలీసు వ్యాన్‌లో తీసుకొని వెళ్లారు.

రాళ్ళు విసరడంవల్ల బసీసం 12 సిటీ ట్రాన్సుపోర్టు బస్సులు, కొన్ని ప్రయివేటు వాహనాలు పాడయినవి.

బస్సు ప్రయాణీకులు, పోలీసులతో సహా అనేకులకు రాళ్ళదెబ్బలు తగిలాయి.

డి. ఎం. కె., మితవాద కమ్యూనిస్టు, జనసంఘ్, పౌరసమితులకు చెందిన దాదాపు 225 మంది ప్రదర్శకులను వివిధ ప్రాంతాలలో పోలీసులు అరెస్టు చేశారు.

అందరి కంటె ఎక్కువమంది డి. ఎం. కె. కి చెందినవారు 125 మంది వున్నారు.

ప్రదర్శకులు "విధానసౌధలో" "ధరలను అదుపులో పెట్టండి లేదిచో గద్దె దిగండి" అనే నినాదాలు చేశారు.

నేటి ఉదయం నుంచి ఉభయ శాసన సభలు, పెక్రకేరియట్ వున్న మైసూరు విధాన సౌధాన్ని ఉక్కు కిరస్త్రాలతో ధరించిన పోలీసులు కాపలా కాస్తున్నారు.

ఆహారం సరఫరా కొరత, ధరలపెరుగుదల, నిరుద్యోగం మొదలైన పౌర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి "విధాన సౌధ చలో" పిలుపు ఇవ్వబడింది.

"విధాన సౌధ ఘెరావ్"కు ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తిపై ఈప్రదర్శనల ప్రారంభమైనాయి.

నిషేధపు ఉత్తర్వులను ధిక్కరించి ప్రదర్శకులు జిల్లా జిల్లా పూరేగింపుగా బయలుదేరారు. కొందరు హైకోర్టు ఆవరణనుంచి ఎర్ర జెండాలతో ఆకస్మాత్తుగా బయటకు రాగానే పోలీసులు వెంటనే వెళ్ళి వారిని అరెస్టు చేశారు.

కేంద్ర ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. రావు జూన్ 25 వ తేదీన మాట్లాడుతూ, యంత్ర పరికరాల ఫ్యాక్టరీలు ఉత్పత్తిని పెంపొందించడానికి ప్రోత్సాహకరంగా ధరల విధానాన్ని రూపొందించాలని సూచించినట్లు తొంటాయి వార్త.

పంజాబ్‌లో కాంగ్రెసు వాదులపై బెదిరింపు చర్యలు

దర్యాప్తు చేయించాలని ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 26 — పంజాబ్ కాంగ్రెసు వాయకుల రాయబార వర్గం ఒకటి ప్రధాన మంత్రిని, హోం మంత్రిని నిన్న ఇక్కడ సందర్శించి, పంజాబ్‌లో ఇటీవల పెచ్చు పెరిగిన అరాజక చర్యలు, రాజకీయ వాదులను బెదిరించే చర్యలను గురించి కేంద్రం దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాల నుంచి కాంగ్రెసులో చేరిన ఇద్దరు నాయకులు హత్య చేస్తామని బెదిరింపులు వచ్చిన సంఘటనలను వారు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమృతసర్‌లోని కాంగ్రెసు కార్యకర్తలపై అనేకమైన తప్పుడు కేసులను పెట్టినట్టు వారు పేర్కొన్నారు.

ఈ రాయబార వర్గంలో శ్రీ గ్యాన్‌సింగ్ రేర్‌వాలా, శ్రీ మోహన్‌లాల్, శ్రీ గ్యాన్ జైల్‌సింగ్, శ్రీ యస్. సర్దారీస్వర్ణసింగ్, సర్దార్ ఇక్బాల్‌సింగ్.

అధికవర్షాలవల్ల తులాల్‌లో ఒక ఇల్లు కూలి, నాలుగేళ్ళ బాలుడు మరణించినట్లు మరొకరు గాయపడినట్టు తన్నూరు వార్త. నివి శ్రీ గిరి అన్నారు.

భారత విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం

అతిశయోక్తితో కూడిన చిత్రణలపట్ల ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిరసన

సైదాబాద్, జూన్ 26—

ఇండియాలో విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యాన్ని గురించి గోరంతలు కొండంతలుగా చిత్రించే మనస్తత్వాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తీవ్రంగా నిరసించారు.

నిన్న ఇక్కడ విద్యా విద్యామందిర్ స్థానోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ ఈ సమస్య ఇండియాలోనే ప్రత్యేకంగాలేదని, ప్రపంచంలోని అన్ని దేశాలలోను ఈ సమస్య ఉన్నదని శ్రీ వి. వి. గిరి అన్నారు. దేశంలో ప్రబలిన సమాజవ్యతిరేకతల వాతావరణానికి విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యం ఒక చిదర్శన అని ఉపరాష్ట్రపతి అన్నారు.

ఉత్పత్తికార్యక్రమాలపట్ల ఉపేక్షాభావం వహించడం, తరచు అరాజకాన్ని సృష్టించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం మొదలైనవన్నీ దీంట్లో భాగాలే నని శ్రీ గిరి అన్నారు.

శ్రీ గిరి తన ప్రసంగంలో ఈమధ్య కాలంలో ఆర్థిక దాస్యానికి గురి అయిన భారత దేశాన్ని విముక్తి గావించడానికి కృషి చేయవలసిందిగా యువతులను విజ్ఞప్తి చేశారు.

పోషణిమ్ తరహా సమాజ లక్ష్యాలను పూర్తి చేసేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని శ్రీ గిరి అన్నారు.

విద్యార్థులలో ప్రబలిన క్రమశిక్షణా రాహిత్యాన్ని నిర్మూలించడానికి యువకులు శక్తియుక్తులను సమాజోపయోగకరమైన పనులపైనే మళ్ళించి, వారిని సక్రమ రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఆయన అన్నారు.

విద్యాసంస్థల ప్రత్యేక ప్రతిపత్తిని గుర్తించి వాటిని తమ రాజకీయ చదరంగానికి దూరంగా ఉంచడం సంప్రదాయబద్ధంగా రాజకీయపార్టీలు భావించాలని ఉపరాష్ట్రపతి అన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల బహుముఖ అభివృద్ధికి పరిధిలో తృప్తిచెయాలని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ పుత్రులు పూర్తిఅయ్యేవరకు రాజకీయాలలో గాని, సమ్మెలలోగాని పాల్గొనరాదని వలహా ఇస్తూ ఉండాలని ఆయన అన్నారు

విద్యకు, రాజకీయానికి మధ్యనవిష్ట సంబంధం స్థాపించడానికి ప్రయత్నాలు ఉద్దేశించబడాలని ఆయన అన్నారు.

విద్యార్థుల శీలాన్ని అభివృద్ధిచేసి, జీవితంలో వారికి ఒక లక్ష్యాన్ని ఉద్దేశించేవిధంగా విద్యా విధానం ఉండాలని ఆయన అన్నారు.

"షేక్ అబ్దుల్లాతో రాజీ ఒప్పందం ప్రశ్న రాకూడదు"

—బలరాజ్ మధోక్ స్పష్టీకరణ

శ్రీనగర్, జూన్ 26—

షేక్ అబ్దుల్లాతో పరిష్కారమనే ప్రశ్నేలేదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలరాజ్‌మధోక్ నిన్న ఇక్కడ ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

విచారణలేకుండా నిరవధికంగా ఎవ్వరినీ నిర్బంధింపకూడదని అయితే 1964 లో షేక్ అబ్దుల్లాను ఎందుకు పదలారో, తిరిగి 1965 లో మళ్ళీఎందుకు అరెస్టుచేశారో, మళ్ళీ కేంద్రప్రభుత్వం ఆయన్ని విడుదల చేయాలనే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయో తాను తెలుసుకొనకోరుతున్నానని శ్రీ మధోక్ అన్నారు.

విడుదల చేసిన వెంటనే షేక్‌ను తిరిగి అరెస్టు చెయ్యవలసి వస్తుందని మీరు భావించితే ఆయన్ని అసలు విడుదల చేయవద్దని శ్రీ మధోక్ అన్నారు.

జడ్. జమ్మూ, కాశ్మీరులకు ప్రత్యేక ప్రతిపత్తి ఉండాలనే సూచనను ప్రస్తావించి సరిహద్దు రాష్ట్రాలను భాషాప్రాతిపదికగాని, ప్రాంతీయ దృక్పథంతోగాని పునర్వ్యవస్థీకరించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్టు జనసంఘం నాయకుడు అన్నారు. కాశ్మీరీల పౌత్తనంవల్ల జమ్మూ ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించి వారికి తగిన రక్షణ ఏర్పాట్లను కలుగజేయడానికి కృషి జరగగలదని ఆయన అన్నారు.

1965లో ఇండియాపై పాకిస్తాన్ దురాక్రమణ జరిగిన సమయంలో రాజౌరీ-పూంచ్ ప్రాంతంలోని 60 వేలమంది పాకిస్తానీలకు వెళ్ళినవారిని తిరిగి ఇండియాలోనికి రావడానికి అనుమతించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని జనసంఘనాయకుడు విమర్శించారు. సాదిక్ ప్రభుత్వం పతనంవల్ల కేంద్ర ప్రభుత్వంమొత్తం దేశభద్రతకు ప్రమాదాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు.

చైనా పాకిస్తాన కలయిక

చైనా, పాకిస్తాన్ల నూతన సయోధ్య ప్రమాదకరమైన పైభరిని కాల్చిందని ఈ రెండు దేశాలతో మన సంబంధాలను పునరాలోచించుకోవాలని ఆయన అన్నారు.

నాగాలాండ్, మిజోహిల్స్, కాశ్మీరలో జరుగుతున్న విద్రోహచర్యలు ప్రమాదానికి చిహ్నాలని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో భాగస్వాములుగా వున్న అతివాద కమ్యూనిస్టులు నక్సలైట్‌లో చైనా విద్రోహ కార్యకలాపాలకు మద్దతు నిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి అసమర్థతను ప్రకటించుకున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ ఆసియాలో శాంతి

తరువాత ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపన అరబ్బులు ఇజ్రాయిలీల మధ్య ముఖాముఖీ సంభాషణలు జరిగినప్పుడే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

అరబ్బులు ఇజ్రాయెల్‌ను గుర్తించి సూయెజ్‌ను అంతర్జాతీయ జలమార్గంగా ప్రకటించాలని ఆయన అన్నారు.

ఎస్. ఎస్. పి. ప్రజాసోషలిస్టుపార్టీల విలీనీకరణ

మధులిమాయే పునరుద్ఘాటన

అహమ్మదాబాద్, జూన్ 26 — పి. ఎస్. పి. సంయుక్త సోషలిస్టు పార్టీల విలీనీకరణ నిర్బంధంగాగాని, లేక ఒక కార్యక్రమం ఆధారంగాగాని జరగాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే నిన్న ఇక్కడ పునరుద్ఘాటించాడు.

"మనం సమైక్యం చెందకుండా ఉండడానికి కారణం కనిపించదని" ఆయన అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ రెండు పార్టీలకు సంబంధించిన అభిప్రాయ భేదాలు మన సత్వాలకు సంబంధించినట్టివి పనిధానాలకు సంబంధించినట్టివి కాదని ఆయన అన్నారు.

తన పార్టీకి సంబంధించినంత వరకు ఈ రెండుపార్టీల విలీనీకరణలో ఎట్టి అవరోధాలు గాని, సంకోచంగాని లేవని ఆయన అన్నారు. కాని ఈ విషయంలో పి.యస్.పి. మందకొడి వైఖరిని అవలంబించడం పట్ల ఆయన విచారాన్ని వ్యక్తం చేశాడు. బహుశా ఈ విషయంలో దానికి కొన్ని అనుమానాలు సందేహాలు వుండడమే అందుకు కారణం కావచ్చునని శ్రీ లిమాయే అన్నారు.

ఈ ఉభయ పార్టీ విలీనం జరిగితే ప్రస్తుతం పార్లమెంటులో తన పార్టీ నాయకత్వాన్ని వదులుకోడానికి తాను సిద్ధంగా వున్నట్టు శ్రీ లిమాయే చెప్పారు.

కాంగ్రెసును అధికారంనుంచి తొలగించడానికి దేశంలో రాజకీయ శక్తుల మధ్య నూతన సయోధ్య నెలకొనాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు అన్నారు.

కాంగ్రెసును పూర్తిగా వ్యతిరేకించే పార్టీలు కేవలం యస్. యస్. పి. ప్రజా సోషలిస్టు పార్టీ లేనని శ్రీ లిమాయే అన్నారు.

చెరకు రైతులకు ఎరువుల సరఫరా

ఇకనుంచి తక్కువ ధరకు లభించగలదట

("ఆంధ్రజ్యోతి" విలేకరి).

హైదరాబాద్, జూన్ 26— ఓలాం షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతం క్రింద చెరకు ఉత్పత్తిదారులు ఫ్యాక్టరీవారు తమకు సరిపడా చేసే ఎరువులు ఇక నుంచి అదనపు ధర చెల్లించనవసరం లేదని ప్రదేశ్ కిసాన్ కాంగ్రెసు కన్వీనర్ శ్రీ దారిరెడ్డి తెలియజేశారు.

ఇంతవరకు షుగర్ ఫ్యాక్టరీల వారు అందరు ఎరువులను చిల్లర ధరకు కొంటున్నారు. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రమ్మారెడ్డి షుగర్ ఫ్యాక్టరీలకు ఎరువులను చౌక ధరకు సప్లయి చేయిందడానికి అంగీకరించారు.

అందువల్ల చెరకు ఉత్పత్తి దారులు చిల్లర ధరకంటె కొంచెం తక్కువకే ఎరువులను పొందగలుగుతారు.

చిల

"భరతకళాప్రపూర్ణ"

శ్రీ నటరాజ రామకృష్ణకు విజయవాడ నృత్యోత్సవాలలో బిరుదు ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 26— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నృత్యకళాపరిషత్తు సంయుక్త యాజమాన్యాన విజయవాడ విజయదుర్గా నృత్యకళాకేంద్రం గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ద్వితీయ నృత్యోత్సవాలు నిన్నటితో ఇక్కడ పరిసమాప్తమయాయి

ఈ నృత్యోత్సవాల సందర్భంగా ప్రఖ్యాత నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణకు "భరత కళా ప్రపూర్ణ" బిరుద ప్రదానం జరిగినది.

అకాడమి అధ్యక్షులు శ్రీ వడ్లమూడి సూర్య తుంద్రరావు సభకు అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రంలో అకాడమీ ప్రతి ఏటా సంగీత, నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుంటుంది. నృత్య ప్రదర్శనలకు కేంద్ర సంస్థ లేనందున అకాడమీ తరపున అడ్‌హాక్ కమిటి నిర్వహించిన పలనీ వచ్చిందని అయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ నృత్య కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ బందా కనకలింగేశ్వరరావు నటరాజ రామకృష్ణకు సన్మాన పత్రం సమర్పించారు. నృత్యోత్సవాలలో 45 మంది పాల్గొన్నారని తెలియ చేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, కేంద్ర పిటిపాడుదల శాఖ మంత్రి డాక్టరు కె. ఎల్. రావు సందేశాలు పంపారు

శ్రీనటరాజ రామకృష్ణకు శ్రీఎస్. సూర్య తుంద్రరావు దండన కాంబాలాదుర. మాతన పత్రాలు అందచేసి సత్కరించారు.

శ్రీ రామకృష్ణ సమాధానమిస్తూ, తాము అభ్యర్థించిన సౌకర్యం అమలతో సహకరించకుండా తగురీతిని పోటీలకు పరిషత్తు అవకాశం కల్పించాలని, తాము ఆంధ్ర ప్రదేశ్ కు ప్రదర్శనలు రేగలమని అయన తెలియజేశారు.

శ్రీ జాకిర్ మహమ్మద్ సదస్సును ప్రారంభించాడు

నృత్య పోటీలలో పాల్గొన్న విజేతలకు శ్రీ ఏవల సూర్య తుంద్రరావు బహుమతులు అందజేశారు.

భరతనాట్యం (సీనియర్స్) ప్రథమ బహుమతి కె. సత్యవతి (గుంటూరు) ద్వితీయ బహుమతి పి. నాగమణి (హైదరాబాద్)

భరతనాట్యం జూనియర్సు ప్రథమ బహుమతి పి. రమాదేవి (విజయవాడ) ద్వితీయ బహుమతి తంగిరాలసత్యవతి (రాజమండ్రి)

కూచిపూడి నాట్యం (సీనియర్సు) ప్రథమ బహుమతి గద్దేల [తణుకు] ద్వితీయ బహుమతి ఎస్. అయిత కుమారి (హైదరాబాద్) (జూనియర్సు) ప్రథమ బహుమతి ఎస్. శ్యామల కుమారి (కర్నూలు) ద్వితీయబహుమతి వేదాంతం మాణిక్యారావు (ఏలూరు)

కథక్ నృత్యం. ద్వితీయ బహుమతి టి. ప్రకాష్ (హైదరాబాద్).

మానసిక వికాసానికి నాట్యకళల దోహదం

విజయవాడ సభలో శ్రీనటరాజ రామకృష్ణ వివరణ

విజయవాడ, జూన్ 26— భారతీయ నృత్యకళ కేవలం వినోదాత్మక కళగానే పరిణతి నొందలేదని, విజ్ఞాన ప్రబోధంతో పాటు అధ్యాత్మిక సంపత్తితో సర్వతో ముఖంగా వికసించి అంధ్రప్రదేశ్ ద్వితీయ నృత్యోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ శ్రీ నటరాజ రామకృష్ణ పేర్కొన్నారు.

సరయిన పోషణలేక కళ నశించదని. అది ముందుతరాలవారికి పిల్లాసవికాసాలను అందివ్వగలుగుతుంది. నృత్యం అపార గోపాలాన్ని ఆనందపరవశుల చేస్తుందని, దానిని ఉపాసించి సాధించి అందరికి ఈ అనుభూతులను పంచిపెట్టగలవారే నర్తకులని శ్రీ రామకృష్ణ అన్నారు.

నాలుగు రోజులపాటు జరిగే ఈనృత్యోత్సవాలు రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, ఆంధ్ర ప్రదేశ్ నృత్య కళాపరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో విజయదుర్గ సంగీత విద్యాలయ, కనకదుర్గ నృత్యకళా కేంద్రం నిర్వహణలో 22వ తేదీన ప్రారంభమయాయి.

నృత్య కళాకారులు సాధించే నూతన భంగిమలను ప్రదర్శించి ప్రోత్సహించడానికి అకాడమీ వారు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని. ఈ అవకాశాన్ని కళాకారులు వినియోగించుకొని కళాభ్యున్నతికి కృషి చేయాలని అయన కోరారు.

ఈ నృత్యోత్సవాలను ప్రారంభించిన శ్రీ వీరంరాజు వెంకటకృష్ణయ్య ప్రసంగిస్తూ నాటక రంగం, నృత్యకళల పూర్వ చరిత్ర, అవి చెందిన పరిణామాలను వివరించారు.

తొలుత శ్రీ ఎం. ఎస్. ఎ దాస్ రావు అహ్వానితులకు స్వాగతంచెప్పారు. శ్రీ ఎం. వి. రమణమూర్తి ప్రార్థన చేశారు.

ఆంధ్రప్రదేశ్ నృత్య కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ బందా కనకలింగేశ్వరరావు అకాడమీ కింద నాట్య సంఘాల సమాఖ్యగా ఏర్పడి కళాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తొలి నృత్యోత్సవాలు హైదరాబాద్‌లో, రెండవ ఉత్సవాలు విజయవాడలో జరిగాయని. ఇవి మూడవ నృత్యోత్సవాలని. ఇట్టి ఉత్సవాల వలన ఈకళల అభివృద్ధి సాధ్యమని సూచించారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ నాట్యకళ గురించిన విశిష్టతపై వ్యాసాన్ని చదివారు.

శ్రీ ఎస్. ఎస్. రాజశేఖరం పండేలాడు పఠించారు.

కుమారి గుళ్ళపల్లి సత్యవతి, కుమారి కందుల సత్యవతి, కుమారి వి వాగమణి, కుమారి గీతా శేషాచలం భరతనాట్య ప్రదర్శన జరిగినది.

నాటకకళకు శ్రీ మాచినేని సేవలు

బందరు సన్మానసభలో ప్రముఖుల ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

బందరు, జూన్ 26— మచ్చనిద్ద రంగస్థలనటుడు, దర్శక ప్రయోక్త, నాటక రచయిత శ్రీ మాచినేని వెంకటేశ్వరరావును స్థానిక లైన్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ వైస్‌అధ్యక్షు అసోసియేషన్ వారు మొన్న హిందూకళాశాల ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు సభకు శ్రీ యార్లగడ్డ నారాయణరావు అధ్యక్షత వహించారు.

కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ సభను ప్రారంభిస్తూ. మానవ హృదయాలలో విజ్ఞాన జ్యోతిని వెలిగించే లలిత కళల ఆరాధన తపస్సులో లీనమైన కళాకారులను, కళలను ఆదరించడం అలవరచుకున్న నాడే ఆంధ్రావని మరింత గొప్ప యామానం కాగలదని ప్రకటించిన అభ్యాసం, కళ్ళ బాటు, అత్యలంప్రతికళాకారుడు అలవరచుకోవలెనని అభిప్రాయపడినారు. ఎర్. బి. ఏ, సైన్ అర్డు అసోసియేషన్ కళాకారులలో పొందిన అభివృద్ధిని అయన ప్రశంసించారు.

సమితి తరపున శ్రీ మాచినేని వెంకటేశ్వరరావును దుశ్శాలువతో సత్కరించారు. సమితి అధ్యక్షులు శ్రీ లంక మందర రామయ్య సన్మానపత్రం సమర్పించారు. తొలుత ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ డి. సుబ్బారావు స్వాగతం పలికారు. సమితి కార్యదర్శి శ్రీ వి. మధాకర్ వివేచకము సమర్పించారు.

ఎర్. బి. సి. రీజినల్ మేనేజరు శ్రీ మార్కస్ రామారావు వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలకు ప్రారంభోత్సవం కావించారు.

డాక్టరు కాకర్లపూడి వెంకటరాజు ప్రసంగిస్తూ, శ్రీ మాచినేని కళాంగంలో ఒక సంస్థవంటివారని. అనేకమంది కళాకారులను తయారు చేశారని. ఆంధ్రావనికి కళావకగా రూపొందించిన కళా తపస్వి అని ప్రశంసించారు.

నాటకరత్నయిత, జర్నలిస్టు శ్రీ పడియాల తండ్రీశ్వరరావు ప్రసంగిస్తూ, సాంఘిక నాటకాలు ప్రచారంలో లేని సమయంలో శ్రీ నార్ల సాంఘిక నాటకాలు, నాటికలు వ్రాశారని, ప్రజా నాట్యమండలి తరపున డాక్టరు రాజారావు, శ్రీ మాచినేని వెంకటేశ్వరరావు, శ్రీ కొడూరి అత్యయ్య వందల సంఖ్యలో సాంఘిక నాటక ప్రదర్శన లిచ్చి దేశంలో తమదంగ కల్పించి ఎర్రజెండను సృష్టించారని, శ్రీ మాచినేని వ్రాసిన "గొరిల్లా" నాటక 16రాత్రులలో ముద్రితమైధారణావధిలో పదారం పొందిన, మహాకవి గురజాడ వ్రాసిన "దేశమును ప్రేమించుమన్నా" గేయానికి అయన స్వరకల్పన చేశారని, నటనకు భావాభినయం, అంగవిన్యాసం, అభినయ కౌశలం, వాడకత్తి మొదలైన లక్షణాలే కాక నిత్యవిమర్శ, దర్శ, జాగ్రత్త ముఖ్యమని, వీటిని అలవరచుకున్న మహా నటుడు శ్రీ మాచినేని అని శ్లాఘించారు. నాడు డాక్టరు రాజారావువలె నేడు శ్రీ మాచినేని తిరిగి కళారంగాన్ని నువరుద్ధరించవలెనని శ్రీ చంద్రశేఖరరావు కోరారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ మాచినేని వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలుపుతూ, మూడు దశాబ్దాల క్రింద డాక్టరు రాజారావు. తాను బందరు పట్టణంలో తొలిగా రంగస్థల మెక్కి "బభ్రువాహన" నాటకం ప్రదర్శించామని. తొలిగా బందరులోనే సన్మానం పొందడం ఆనందదాయకమని అన్నారు. తాము స్వరకల్పన చేసిన కొన్ని జాతీయ గీతాలను ఆయన గానం చేసి ప్రేక్షకులను రంజింప చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ లంక సుందర రామయ్య వందన సమర్పణం చేశారు.

శిల్ప, చిత్రకళల వైశిష్ట్యం

బందరులో శ్రీ ఎ. ఎఫ్ త్యాగరాజు వివరణ

("ఆంధ్ర జ్యోతి" ప్రతినిధి)

బందరు, జూన్ 26— స్థానిక రైల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయీస్ వైస్ అధ్యక్ష అసోసియేషన్ వార్షిక మహాసభల కార్యక్రమంలో భాగంగా చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేశారు. నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు దీనికి ప్రారంభోత్సవం కావిస్తూ భారత చిత్ర, శిల్ప కళలు ప్రపంచదేశాలలో గౌరవం పొందాయని, భావప్రకటనకు కళలు తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు.

కళల అభివృద్ధికి, ప్రోత్సాహం కలిగించి ఎరి, బి. ఏ. సిబ్బంది లలిత కళాసమితి చేస్తున్న కృషిని అయన అభినందించారు.

రీజినల్ మేనేజరు శ్రీ మార్కస్ రామారావు ఎళను ప్రారంభిస్తూ విరామ సమయాలలో సిబ్బంది ఏదో ఒక కళలో నిమగ్నులై పరిశ్రమలను ప్రజలకు పంచవలెనని కోరారు. తొలి నృత్యోత్సవాలు హైదరాబాద్‌లో, రెండవ ఉత్సవాలు విజయవాడలో జరిగాయని. ఇవి మూడవ నృత్యోత్సవాలని. ఇట్టి ఉత్సవాల వలన ఈకళల అభివృద్ధి సాధ్యమని సూచించారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ నాట్యకళ గురించిన విశిష్టతపై వ్యాసాన్ని చదివారు.

శ్రీ ఎస్. ఎస్. రాజశేఖరం పండేలాడు పఠించారు.

కుమారి గుళ్ళపల్లి సత్యవతి, కుమారి కందుల సత్యవతి, కుమారి వి వాగమణి, కుమారి గీతా శేషాచలం భరతనాట్య ప్రదర్శన జరిగినది.

పల్లెలు:బస్తీలు

పెద్దాపురం : రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు జి. రామమోహనరావు. మాట్లాడుతూ కాకినాడ మొబైల్ సర్జికల్ హెల్తు అపీసరు డాక్టరు డి. సుబ్బారావు సహకారంతో రంగంపేట, గండేపల్లి, కె. గోపాలపురం గ్రామాలలో మొత్తం 40 మందికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసినట్లు తెలియజేశారు.

• •

స్థానిక పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీ జయంతి సూర్యప్రకాశరావు (55) 17 వ తేదీన మరణించారు. ఆయనకు భార్య. ఇద్దరు కుమార్తెలు వున్నారు. పెద్దాపురం మునిసిపల్ టీచర్సు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఎ. వి. సీతారామారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో శ్రీయుతులు దొంకాడ సత్యనారాయణమూర్తి, దేవూరి రామచంద్రరావు, వంగల శ్రీవెంకటేశ్వర్లు, నాగుంపాటి వెంకట్రావు, మంగిపూడి వెంకట్రావు వ్రసంగించారు సంతాపం తెలుపుతూ శ్రీ సూర్యప్రకాశరావు గుణగణాలను, బోధనాపటిమను ప్రశంసించారు.

బందరు : గన్నవరం తాలూకా కానూ మోలుకు చెందిన మాజీ కానన పత్యులు శ్రీ సూకల వీరరాఘవయ్య భార్య శ్రీమతి శేషమ్మ (66) హృద్రోగంతో ఇటీవల గుడివాడలో చనిపోయారు. భర్త, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆలస్యంగా పనికి హాజరు

ఎల్. ఐ. సి. సిబ్బంది చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జూన్ 26— స్థానిక ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసు, బ్రాంచి ఆఫీసు సిబ్బంది 23 వ తేదీ ఉదయం 50 నిమిషాలు ఆలస్యంగా ఆఫీసుకు హాజరయారు. ఈ కార్యక్రమం నుటికి మూడుపాళ్ళు విజయంపొందినదని.

జబల్‌పూర్ డివిజనల్ ఆఫీసులో సిబ్బంది సంఘం కార్యదర్శిని ఉద్యోగంనుంచి తొలగించిన కారణంగా పాలకవర్గం పైబరిని విరసిస్తూ దేశం అంతటా సిబ్బంది ఆరోజున 50 నిమిషాలు ఆలస్యంగా ఆఫీసుకు హాజరయారు.

బందరు డివిజనల్ ఆఫీసు క్రింద పని చేస్తున్న బ్రాంచీలు అన్నిటిలోను ఈ తర్జను సిబ్బంది అమలు జరిపి నూటికి నూరుపాళ్ళు విజయవంతం చేసినట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

ఈ సందర్భంగానే ఈ నెల 14 నుంచి "వర్కు టు రూల్" అమలుజరుపుతున్నారు.

బందరులో కెనెడీ రోడ్డు దుస్థితి

బందరు, జూన్ 26— ఇక్కడి విశాలమైన, పొడవైన, ప్రాముఖ్యత కలిగిన కెనెడీ రోడు శిథిలమై గోతులతో నిండి వున్నది. వన్ వే ట్రాఫిక్ పేరుతో ఆర్. టి. సి. బస్సులు కూడా ఈ రోడ్డు మీదుగా నడుపుతున్నాయి. ప్రభుత్వం కార్యాలయాలన్నీ ఈ రోడ్డుపక్కనే వున్నాయి.

మొన్న కురిసిన భారీవర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా పాడయిపోయినది. రోడ్డుపైపడిన గోతులలో నీరు నిలిచిపోయినది. ప్రజలు యమయాతనలు పడుతున్నారు.

సంవత్సరం క్రితం ఈ నాలుగు మైళ్ళ రోడ్డును ప్రభుత్వం తీసుకున్నది. ఇంతవరకు ఏమీ బాగుచేయించలేదు.

స్థానిక మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి వివరిస్తూ విజ్ఞాపన పంపారు.

వివాహ మహోత్సవాలు

కంకిపాడు, జూన్ 26 - బాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎల్. చిదంబరం జేష్ఠ పుత్రుడు చిరంజీవి వెంకటసుబ్బయ్యకు సౌభాగ్యవతి కనుమకుమారికి 16వ తేదీన పాలకొల్లులో వైభవోపేతంగా వివాహం జరిగినది. 20వ తేదీన విజయవాడ రైస్ మిల్లర్సు అసోసియేషన్ హాలులో రిసెప్షన్ జరిగినది. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

• •

భీమవరం జూన్ 26— స్థానిక వస్త్ర వ్యాపారి శ్రీ కటవరి పట్టాభిరామయ్య పెద్దకుమారుడు శ్రీ వెంకటరత్నం ద్వితీయ కుమారుడు చిరంజీవి లక్ష్మణస్వామికి, మార్టేరుకు చెందిన శ్రీ గాదె సూర్యనారాయణ జ్యేష్ఠపుత్రిక సౌభాగ్యవతి వెంకటసుబ్బలక్ష్మికి మొన్న వైభవంగా వివాహం జరిపారు. ఈ సందర్భంగా పండిత సత్కారం జరిగినది.

• •

బందరు, జూన్ 26— కృష్ణాజిల్లా దివితాలూకా నూకలవారివారిపాలెం ప్రముఖులు శ్రీ నరహరిశెట్టి రామయ్య తమ ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి కనకదుర్గాభవానికి శ్రీ మోగంటి నాగేంద్రం అయిదవ కొడుకు చిరంజీవి రాధాకృష్ణమూర్తికి ఇచ్చి 24 వ తేదీన తమ తతుర్థ పుత్రుడు చిరంజీవి జగన్మోహనరావుకు గుడివాడకుచెందిన శ్రీ తలమలశెట్టి సూర్యప్రకాశరావు తృతీయ పుత్రిక సౌభాగ్యవతి ప్రభావతిలో 25 వ తేదీన వివాహమహోత్సవాలను వైభవోపేతంగా జరిపించారు, రెండుచోట్లకు పెక్కుమంది ప్రముఖులు హాజరయి, వధూవరులను ఆశీర్వదించారు.

కెసియస్‌క్లెపట్ల అభిమానం

తణుకు, జూన్ 26— ఇక్కడి దంపతులకు కలిగిన అబ్బాయికి న్యూయార్క్‌లో 25 సంవత్సరాల వయస్సుగల ప్రపంచ ఛాంపియన్ హెవీ వెయిట్ బాక్సర్ కేసియస్ క్లే పేరు పెట్టారు.

అతను క్రిస్టియన్ మతం నుంచి ఇస్లాం మతం స్వీకరించిన పిదప కేసియస్ క్లేకు బదులు మహమ్మద్ అలీగా పేరు మార్చుకున్నాడు.

యుద్ధంలో పాల్గొన విరాకరించి నందున క్లేకు అమెరికా కోర్టు అయిదు సంవత్సరాల జైలుశిక్ష, పది వేల పౌండ్లు జరిమానా విధించిన సంగతి విని, అతనిబ్బాయికార్థం ఇక్కడ ఇతరులు మహమ్మద్ అలీక్లే అని పేరు పెట్టుకున్నారు.

సుప్రసిద్ధనటునకు 'నాటక కళాప్రపూర్ణ'

బిరుదు ప్రదానానికి ఆంధ్ర నాటక కళా పరిషత్తు నిర్ణయం

తాడేపల్లిగూడెం, జూన్ 26— ఈ నెల 22 వ తేదీన ఇక్కడ ఆంధ్రనాటక కళా పరిషత్తు కార్యవర్గ సమావేశం శ్రీ త్రివరనేని శివప్రసాదరావు అధ్యక్షతన జరిగినది.

ఈ సంవత్సరం మహాసభలలో వృద్ధ, సిద్ధ, ప్రసిద్ధ నటులలో ఒకరిని "నాటక కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించ నిశ్చయించి. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీవారు ప్రాయించి ఉత్తమమైనదిగా నిర్ణయించిన "లేపాక్షి" నాటకం ప్రత్యేక ప్రదర్శనల పోటీ ఏర్పాటుచేయడానికి, పోటీలో ఉత్తమ ప్రదర్శనకు రు. 2,116 లు, ద్వితీయ ఉత్తమప్రదర్శనకు రు. 1,116 లు నగదు బహుమతులు ఇవ్వడానికి తీర్మానించారు.

వచ్చే అక్టోబరులో పరిషత్తు మహాసభలు భీమవరంలో కాని, ఏలూరులో కాని ఏర్పాటు చేయవలదారు.

ఆంధ్ర, ప్రవాసాంధ్రులు, కొత్తపాత్ర, వృత్తి నటులు పోటీలో పాల్గొనవచ్చునని, దరఖాస్తులు "ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర నాటక కళాపరిషత్తు, తాడేపల్లిగూడెం"కార్యాలయానికి వచ్చేనెల 15 వ తేదీలోగా అందజేయవలెనని వారు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య యోధులకు పెన్షన్ సౌకర్యం

మైసూరు ప్రభుత్వం పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, జూన్ 26— స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, పోరాడిన యోధులందరికి నెలకు వంద రూపాయల పెన్షన్ సౌకర్యం ఒనగూర్చడానికి పరిశీలన జరుగుతున్నట్టు రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ అల్లం కరిబసప్ప మొన్న ఇక్కడి కంటోన్‌మెంట్ ప్రాంతంలో మాజీ సైనికుల కాలనీకి శంకుస్థాపన కావిస్తూ తెలియజేశారు.

సభకు జిల్లా మాజీ సైనికుల సంఘం ప్రెసిడెంటు శ్రీ జె. వి. ఇర్విన్ అధ్యక్షత వహించారు.

ఈ జిల్లాలో వున్న ఏడు వందల మంది మాజీ సైనికులలోను 250 మంది బళ్ళారిలో నివసిస్తున్నారు. వీరి కొరకు రాష్ట్రప్రభుత్వం 14 ఎకరాల భూమిని సమకూర్చింది. 13,800 లు కాలని నిర్మాణానికి మంజూరుచేసినది.

విజయవాడలో అనుబంధ కళాశాల పాలక వర్గాల సమావేశం

విజయవాడ, జూన్ 27— ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రయివేట్ అనుబంధ కళాశాలల యాజమాన్య సంఘం 23వ తేదీ ఉదయం. ఆంధ్రలయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ గార్డన్ అధ్యక్షతన సమావేశమయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హయ్యరీ ఎడుకేషన్ డైరెక్టరుచే ఇటీవల ఇవ్వబడిన ప్రభుత్వ ఉత్తరువు నుంచి ఉత్పన్నమయ్యే ఈ కింది సమస్యలను ప్రభుత్వానికి తెలియచేయడానికై కావలసిన తర్జనలు తీసుకొనడానికి సంఘం కార్యదర్శి శ్రీ డి. రామచంద్రారెడ్డికి అధికారాన్నిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ప్రభుత్వంచే అనుబంధ కళాశాలలకు ఇవ్వబడే టీచింగు గ్రాంట్లు పది శాతం కోతకు సంబంధించి ప్రభుత్వ ఉత్తరువు పని భారం పెరుదల. అందువల్ల లెక్చరర్ల రిక్రూటింమెంటుకు తోడ్పడుతుంది.

శ్రీయుతులు నన్నపనేని వెంకటరావు, జార్జ్ మూడి శివరామప్రసాద్, డి. రామచంద్రారెడ్డి, కాకరపర్తి భావనారాయణ, కాశీ రామారావు, ఫాదర్ గార్డనీ, డాక్టర్ టి. రామారావులు గల ప్రతినిధి వర్గాన్ని ఎంపాలని మరొక తీర్మానం చేశారు.

తిక్కన తీర్చిదిద్దిన "భూ తనూజాత"

"పంచకళ్యాణి" రచయితల సమావేశంలో వివరణ

("ఆంధ్రజ్యోతి" (ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 26- "పంచకళ్యాణి" రచయితల ప్రచురణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమావేశాలలో ఆరవ నెలవారి సమావేశం ఇటీవల చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయావరణలో జరిగినది.

శ్రీ రాంబాబు సత్యనారాయణ స్వాగతం చెబుతూ, 'పంచ కళ్యాణి' ఆశయాలను వివరించారు.

శ్రీ శాస్త్రిగారు సమునాత శర్మ "తిక్కన తీర్చిదిద్దిన భూతనూజాత అన్న విషయమై రిక్కలనో తిర రామాయణంలోని విద్యాలను పేర్కొంటూ, సీత సౌశీల్యాన్ని పాతివ్రత్యాన్ని, రామవిశిష్టతను తిక్కన ఎలా అభివర్ణించాడో వివరించారు.

శ్రీ పెమ్మరాజు రామచంద్రరావు మాట్లాడుతూ. "రచయిత-లక్ష్యం" అన్న అంశాన్ని వివరిస్తూ. "రచయితకు లక్ష్యం లేకుండా రచన చేయడం దుష్కరం. ఏ రచయిత అయినా ఒక లక్ష్యాన్ని ముందుంచుకోవాలి. ఆ లక్ష్యం తాను రచయితగా నిలబడడానికి, తన్నుతానుతీర్చిదిద్దుకోడానికి తోడ్పడుతుంది. అలాంటి లక్ష్యం అనంతం. అవధులం. కళాతీతం, పార్శ్వకాలికం అయి వుండితీరాలి. మానసిక పరిణామాన్ని తీసుకువచ్చే రచనకావాలి. చిరకాలం నిలిచే రచన చేయడమే రచయితకు లక్ష్యంగా వుండాలి" అని అన్నారు.

కుమారి శకుంతల మాట్లాడుతూ, మానవికాన్యత్వం, మానసిక పరిణామం కలిగించే రచనలు అవసరమనని, ఈ రచనలకు అసలు భూత కూడా తోడ్పడుతుందని అన్నారు.

శ్రీ కె. ఎస్. కె. వెంకటేశ్వర్లు శ్రీ వడ్డవల్లి సత్యం, శ్రీ మంత్రిప్రగడ సత్యం, శ్రీ కోణార్క తమ తమ స్వీయకవితలను వినిపించారు.

శ్రీ కోణార్క వందన సమర్పణ చేశారు.

విజయవాడలో కత్తిపోటుకు గురయిన క్రైస్తవ మతాచార్యుని మృతి

విజయవాడ జూన్ 26 — విజయవాడ గాన్సిలీహాలీకు చెందిన రివరెండ్ రాజరత్నంను 22 వ తేదీన ఎవరో కత్తితో పొడిచారని పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

ఈ సందర్భంలో పబ్లిక్ ప్రెస్కర్ శ్రీ ఆర్. కె. విజయసింగ్ 45 సంవత్సరాల వయస్సుగల శ్రీ కె. రామపుణ అనునతనిని అరెస్టుచేసి రిమాండ్‌లో వుంచారు

కత్తితో పొడవడానికి కారణమేమిటో తెలియలేదు. ఈ కేసును గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ రాజరత్నం విన్న సాయంత్రం ప్రత్యూషం అనుపత్రికలో మృతి చెందారు.

ఆకాశవాణి

బుధవారం, జూన్ 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 బజారు రరలు, 6-55 సామవేదగీతం, 7-00 తెలుగులోవార్తలు, 7-15 హైదరాబాద్ వరకు 8-00 ఆంగ్లంలో వార్తలు మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, సినీగీతం సంగీతం 1-00 మహిళాసమాజం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం: ఏ ద్యపకనము 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం. 6-30 పంటపనులు. 7-00 తెలుగులోవార్తలు, 7-15 హైదరాబాద్ వరకు 7-45 లలిత సంగీతం: 8-00 "సుజనాబాయి" నాటిక, 8-30 చిత్రతరంగిణి, సినీగీతం 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-45 అమృత వర్షిణి, 10-30 ఆంగ్లంలోవార్తలు, 10-35 జన గణ మన ప్రసారసమాప్తి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగో 7-00 తెలుగులో వార్తలు, 7-15 రాజలక్ష్మీ శ్రీనాథ 7-45 సుగంధసంగీత 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్య పఠనం, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6-30 వ్యవసాయ వివరాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 తెలుగు పాట 7-30 భారత దర్శనం, 7-35 చిత్ర సీమ. 7-45 కాలవక్రం: సినర్తిం పసంగ, 8-00 నాటిక, 8-30 టి. కిశోరాదేవి 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-40 వాతావరణసూచన జన గణమన, ప్రసారసమాప్తి,

హైదరాబాద్-బి

283. మీ (1060 కిలోసై)

మ॥ 2-00 చిత్రవీథి సీ, 2-20 సుగంధ సంగీత, 2-30 పంకరీనాదీ భాగవతి 2-50 సుగంధసంగీత సా॥ 10-00 ప్రసార సమాప్తి

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం, 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 బజారు రరలు, 6-45 విరామసంగీతం, 6-50 వాద్యగోష్ఠి, 8-40 చిత్రగానం, 9-45 వాద్యసంగీతం, 10-30 మధురగీతం 10-50 ఆంగ్లంలో వార్తలు మ॥ 12-00 కార్మికులకార్యక్రమం, 1-30 వాద్యగోష్ఠి, 1-45 చిత్రగానం, సా॥ 6-00 విరామ సంగీతం, 6-15 చిత్రగానం, 6-30 వ్యవసాయదాడులకు, 8-00 నాటిక, 8-15 రేడియో న్యూస్‌రీల్, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-45 వాద్యసంగీతం, 10-30 చిత్రగానం, 12-00 జనగణమన, ప్రసారసమాప్తి

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-00 మద్రాస్ ఎ వలె, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులోవార్తలు, 7-15 సంగీతమంజరి, 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-15 విరామ సంగీతం, 6-20 సినిమా ప్రకటనలు, వాణిజ్యవార్తలు, 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు 7-15 చిత్రగానం, 7-30 గీతమాలిక 8-00 సుజనాబాయి నాటిక 8-30 వాద్యగోష్ఠి 9-00 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణసూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

దినవాక్యం

"రాష్ట్ర బడ్జెట్టులో చేనేత పరిశ్రమకు అన్యాయం"

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం 1967-68 బడ్జెట్టును ప్రతిపాదిస్తూ దేశ చేనత కెటాయించిన

బెంగుళూరులో 250 మంది అరెస్టు

శాసనసభ భవనంముందు ప్రదర్శనల నిరోధానికై

బెంగుళూరు, జూన్ 26— మైసూర్ ఆర్థికమంత్రి గత మార్చిలో అందచేసిన భాష్రి బడ్జెటును వివరంగా చర్చించుటకు నేడు మైసూర్ లెజిస్లేటివ్ శాసనసభ సమావేశమవుతున్నది.

మైసూర్ రాష్ట్ర శాసనసభ సమావేశం జూలై ఆఖరువరకు కొనసాగుతుంది.

250 మంది అరెస్టు

నేడు మైసూరు శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభంకానున్న సమయంలో నగరంలో శాంతి భద్రతలకు భంగంకలుగకుండా ఉండుటకు తగిన భద్రతగా కొందరు శాసనసభ్యులతోసహా 250మందిని పోలీసులు నిన్న రాత్రివరకు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

ప్రతిపక్షాలు నేడు విధాన సౌధాన్ని ఘెరావ్ చేయాలి. విధాన సౌధానికి బయలు దేరాలని నిర్ణయించడంవల్ల ఈ అరెస్టులు జరిగాయి. అదేవిధంగా. ఆహార ధాన్యాల కొరత, బెంగుళూరు మున్సిపల్ కార్పొరేషన్ రద్దుపై ఆక్షేపణగా ప్రదర్శనలు జరిపడానికి ప్రతిపక్షాలు నిర్ణయించాయి

నేషనల్ కాంగ్రెస్ దళంవారు వ్యతిరేక ప్రదర్శనలను జరపడానికికూడా నిర్ణయించుకొన్నారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణానికి కేంద్రం అనుమతి

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి లేకుండా మంజూరు చేయమని కేంద్రమంత్రి డాక్టర్ రావు హామీ

బెంగుళూరు, జూన్ 26—

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి కేంద్రం ఆంధ్ర ప్రభుత్వానికి అనుమతి ఇవ్వబోదని మైసూరు ప్రతినిధులకు కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె యల్. రావు హామీ ఇచ్చారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ మూడ్రోజులు విన్న ఇక్కడకు తిరిగివచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ విషయానికి సంబంధించి క్రితం పూర్వకంగా ఒక గట్టి సమాధానం ఇవ్వాలని మైసూర్ ప్రభుత్వం డాక్టర్ కె ఎల్. రావును కోరినట్లు శ్రీ పాటిల్ అన్నారు.

నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణానికి సంబంధించి ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర అనుమతి కోరిందేమో స్పష్టంచేయవలసిందని మైసూరు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని అయన అన్నారు ఆంధ్ర ప్రభుత్వం క్రెస్టుగేటును తయారు చేయడానికి ఒక ఇంజనీరింగు సంస్థను అర్థరుణిని సమయానికి సంబంధించికూడా స్పష్టం చేయాలని, ఒకవేళ అ విధంగా జరిగితే మైసూరు ప్రయోజనాలను కాపాడడానికి కేంద్రం ఏమిచర్యలు తీసుకుంటుందని కూడ కేంద్రాన్ని మైసూరు ప్రభుత్వం అడిగిందని కూడా శ్రీ పాటిల్ తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఇంతవరకు సమాధానం చెప్పకపోయినందున మైసూరు ప్రతినిధులు ఢిల్లీలో డాక్టర్ కె ఎల్. రావును కలుసుకొని ఈ విషయం చర్చించారని శ్రీ పాటిల్ అన్నారు.

కిరావతినుంచి గోవాకు విద్యుచ్ఛక్తి

మైసూరు ప్రభుత్వం కిరావతి ప్రాజెక్టు విద్యుచ్ఛక్తిని, మద్రాసు ఆంధ్రులకు సరఫరాచేసిన దానికంటే తక్కువ రేటుకు గోవాకు సరఫరాచేస్తున్నదని మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

మైసూరు తమకు ఎక్కువరేటుకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నదని గోవాముఖ్యమంత్రి శ్రీ దయానంద బండోడ్కర్ చేసిన ఆరోపణకు సమాధానంగా శ్రీ పాటిల్ ఈ విషయాన్ని వెల్లడించారు.

మైసూరు గోవాకు సరఫరా చేసిన విద్యుచ్ఛక్తి యూనిట్‌కు 7 కి పైసలు వసూలు చేస్తున్నదని మద్రాసుకు తొమ్మిది పైసలు. ఆంధ్రకు 10 పైసలకు సరఫరా చేస్తున్నదని అయన అన్నారు.

కార్మికవర్గాలలో ఐక్యత అవశ్యకత

మంచిర్యాల సభలో మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంచిర్యాల జూన్ 26— ఇటీవల ఇక్కడి పార్కులో శాసనసభ్యులు శ్రీ వైరావులు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగిస్తూ కార్మికులు ఐకమత్యం హరించి తమ హక్కులను, కోర్కెలను సాధించుకోవలెనని సూచించారు.

మంచిర్యాల పారిశ్రామిక ప్రాంతంగా ఇంకా అభివృద్ధిచెందవలెనని ఆయన అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ రమణాముజు, శ్రీ మీరుద్దీన్ కార్మికుల సమస్యలపై ప్రసంగిస్తూ సత్యం పెరుగుతున్న ధరలవల్ల కూలి రేట్లు పెంచవలసిన అవసరాన్ని యజమానులు గుర్తించవలెనని విజ్ఞప్తి చేశారు.

శ్రీ నవనీతరావు వందనసమర్పణంతో సభ ముగిసింది.

గ్రంథాలయ సంఘం

తొండంగి జూన్ 26— శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంఘం వర్షసత్య సమావేశం వచ్చేనెల రెండవ తేదీ ఆదివారం తొమ్మిది గంటలకు చీపురుపల్లిలోని జిల్లా తెలివత్తు హైస్కూలువద్ద జరుగుతుందని కార్యదర్శి శ్రీ వేణుకు మిల్లి పత్రికా ప్రకటన ఎలియచేశారు.

బొబ్బిలిలో బియ్యం చౌకధర దుకాణాలు

ప్రారంభించాలని పురపాలక సంఘం తీర్మానం

బొబ్బిలి, జూన్ 26— బొబ్బిలి పురపాలక సంఘం 25 వ తేదీన శ్రీ గంగయ్య అధ్యక్షతన సమావేశమై ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వి. ఎస్. నారాయణస్వామి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని గురించి చర్చించింది.

కిలో బియ్యం రూపాయిన్నర ధరతో కొనుక్కొనవలసి వస్తున్న పేద, మధ్యతరగతి ఉద్యోగుల బాధలనుంచి విముక్తిచేయడానికి ప్రతి వార్డునకు ఒక చౌకధర దుకాణాన్ని పారంభించాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు బదులుగా బొబ్బిలి తహశీల్దారుకు ప్రత్యేక వర్తిలను ఇవ్వడానికి అధికారం ఇవ్వవలసిందిగా కలెక్టరును కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఇక్కడ ఏర్పడి వున్న పరిస్థితిని వివరించడానికి అడుగురు ఎమ్మెల్యేలగల ప్రతినిధివర్గాన్ని పంపడానికి నిర్ణయించింది.

శేరశర్ అనులతిల మందికి పైగా ప్రజలు నిరుద్యోగులై వుండగా మరి యాభై అక్షం మంది పూర్తికాలం పనిపాట్లు లేకుండగా వున్నారని మంత్రి శ్రీ మంజూరన్ ప్రకటించారు

ఇండియా జట్టుకు ఏడువేల పౌన్లు వాటా

లండన్, జూన్ 26— లార్డ్సులో మొన్న జరిగిన రెండవ టెస్టు మూడవరోజు ఆటలో అధికారపూర్వకమైన లెక్కల ప్రకారం 15,800 మంది ప్రేక్షకులు హాజరయ్యారు.

గత మూడు రోజుల ఆటవల్ల ఇండియన్ జట్టుకు ఏడువేల పౌన్లు వస్తుంది.

సర్దేశాయి స్వదేశం పయనం

ఇండియా జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ - దిలీప్ సర్దేశాయి గురువారం గాని, శుక్రవారంగాని స్వదేశం బయలుదేరతారు.

సర్దేశాయికి తుడిచేతి మధ్యవేలు కొమికి గత గురువారం లార్డ్సులో జరిగిన ఆటలో విరిగింది. బయలుదేరబోయేముందు ఆపరేషన్ జరుగుతుంది.

ఇండియా జట్టు మేనేజర్ శ్రీ కాంబోర్ మిన్న ఇక్కడ సర్దేశాయి ఐదులు మరొకరిని పంపవలసిందిగా తాను కోరడం లేదని చెప్పారు.

కర్నూలు-కడప కాల్వకింద 30 వేల ఎకరాల మెట్ట ఆయకట్టుకు నీటి సరఫరా

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కర్నూలు, జూన్ 26—

కర్నూలు - కడప కాల్వ కింద గల మెట్ట ఆయకట్టులో 30 వేల ఎకరాలకు వచ్చే ఖరీఫ్ పంటకాలంలో వరి పండించడానికి వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు

ఇటీవల జరిగిన కర్నూలు - కడప కాల్వ ఆయకట్టు రైతుల సమావేశంలో మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు

వరి పండించాలని తలపెట్టిన ఈ మెట్ట భూమి ఎక్కువగా ఆళ్ళగడ్డ తాలూకాలో వున్నది. కర్నూలు, కడప జిల్లాలలో కూడా ఈ భూమి కొంత వున్నది.

ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ జి. తిమ్మారెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు.

ఆయకట్టు రైతులేగాక, కర్నూలు, కడప జిల్లా పరిషత్తుల అధ్యక్షులు, ఎం.ఎల్.ఎ లు కూడా సమావేశానికి హాజరయ్యారు.

సహకార శాఖ మంత్రి శ్రీ ఏలయ భాస్కరరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ టి. మల్లారెడ్డి, కూడా రైతుల పక్షాన వచ్చారు. సుబ్బారెడ్డి ఆయకట్టు ప్రాంతంలోని కోయిలకుంట్ల నుంచి ఎన్నికైనారు.

సభ్యులు: శ్రీ యు. ఇ. డి. రంగారావ్యులు, వెంపటి కోటేశ్వరశాస్త్రి, గోగినేని వేంకటసుబ్బయ్య, మల్లెల శోభనాచలచక్రవర్తి, ద్విభాష్యం వేంకట సూర్యనారాయణమూర్తి, పంతుల ఉమామహేశ్వరరావు, తూములూరి వేంకటసుబ్బయ్య, టి. సూర్యనారాయణమూర్తి, కుందేరు సీతారామస్వామి, కె. దాలయ్య, దార్లపూడి రామబ్రహ్మశర్మ, ఈశ్వరదినమణికామేశ్వరరావు, అండవల్లి ఎట్టాభిరామాచార్యులు, కందుకూరి వేంకటసుబ్బారావు, రుద్రపాక విశ్వేశ్వరశర్మ, భూమిరి సుబ్బరామయ్య, చిట్టిలొట్ల ఈశ్వరశర్మ, దివి శ్రీనివాసాచార్యులు, వంగర గుండిమూర్తి, పి. శరగోపాచార్యులు, దూళిపాళ్ళ సీతారామశాస్త్రి, బి. రంగనాయకులు, బుంగ్రు సుబ్బారావు, హెచ్. అదిశేషప్ప, టి. హయగ్రీవాచార్యులు, ప్రద్యుమ్నానంద భారతీస్వామి, మగర్ మస్తాన్ సాహెబ్ ప్రభృతులు.

ఆయుర్వేద మహామండలి నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, జూన్ 26— ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి వార్షిక సభలలో ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు పండిత వి. టి. వి. రామానుజస్వాము. ఉపాధ్యక్షులు: డాక్టర్ ప్రకాశ. చంద్రశతవధి. డాక్టర్ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, కర్టరీచక్రవర్తుల నరసింహాచార్యులు, వైద్యభూషణ వేంకట్రావు. ప్రధాన కార్యదర్శి: డాక్టరు పెదింటి వేంకటాచార్యులు. సహాయ కార్యదర్శులు: డాక్టరు పుల్లాయంతుల గవరయ్య, శ్రీ దాస్యం రామానుజసూరి, శ్రీ వి. టి. వి. రంగాచార్యులు.

సభ్యులు: శ్రీ యు. ఇ. డి. రంగాచార్యులు, వెంపటి కోటేశ్వరశాస్త్రి, గోగినేని వేంకట సుబ్బయ్య, మల్లెల శోభనాచలచక్రవర్తి, ద్విభాష్యం వేంకట సూర్యనారాయణమూర్తి, పంతుల ఉమామహేశ్వరరావు, తూములూరి వేంకటసుబ్బయ్య, టి. సూర్యనారాయణమూర్తి, కుందేరు సీతారామస్వామి, కె. దాలయ్య, దార్లపూడి రామబ్రహ్మశర్మ, ఈశ్వరదినమణికామేశ్వరరావు, అండవల్లి ఎట్టాభిరామాచార్యులు, కందుకూరి వేంకటసుబ్బారావు, రుద్రపాక విశ్వేశ్వరశర్మ, భూమిరి సుబ్బరామయ్య, చిట్టిలొట్ల ఈశ్వరశర్మ, దివి శ్రీనివాసాచార్యులు, వంగర గుండిమూర్తి, పి. శరగోపాచార్యులు, దూళిపాళ్ళ సీతారామశాస్త్రి, బి. రంగనాయకులు, బుంగ్రు సుబ్బారావు, హెచ్. అదిశేషప్ప, టి. హయగ్రీవాచార్యులు, ప్రద్యుమ్నానంద భారతీస్వామి, మగర్ మస్తాన్ సాహెబ్ ప్రభృతులు.

మంత్రి సిద్ధారెడికి విజ్ఞప్తి

ఎర్రగొండపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ కోటయ్య శాసనసభ్యుడు శ్రీ జి తిమ్మారెడ్డి ఇరిగేషన్ మంత్రి సిద్ధారెడ్డిని కలుసుకొని ఎర్రగొండపాలెం సమితి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరించాలని కోరారు.

ఈ సమితి ప్రాంతంలో 2200 ఇరిగేషన్ బావులు వున్నవని వారు మంత్రికి తెలియజేశారు.

తగిన చర్యలు గైకొంటానని మంత్రి వాగ్దానం చేశారు.

నాగార్జునసాగర్ క్రింద రైతులకు రాయితీలు

ఈ ఏడాదికి కూడా పొడిగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 26— నాగార్జునసాగర్ క్రింద గల భూమికి గత సంవత్సరం ఇచ్చిన రాయితీలను ప్రభుత్వం ఈ సంవత్సరానికి పొడిగించింది.

దీని వలితంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద ఇరిగేషన్ సౌకర్యాలు పొందుతున్న రైతులను నీటి తీరువా చెల్లింపు నుంచి మినహాయిస్తారు.

అగ్నిప్రమాదానికి ఒకవ్యక్తి ఆహుతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 26 - దక్షిణ విశాఖపట్నం జిల్లా నరసాగ్రామంలో బుధవారం జరిగిన ఒక అగ్నిప్రమాదంలో ఒకవ్యక్తి మరణించగా ఒక ఎద్దు ఆహుతి అయినట్లు అధికార సమాచారంతో తెలుస్తున్నది.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 26—

వెండి 1 కిలోగ్రాము	246.00
" 10 గ్రాములు	3.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	380.00
పాలకొల్లులో	350.00
అమలాపురంలో	340.00

ధాన్యం

అక్కుమన్	81.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కుమన్	66.50
వెంబర్లు	78.02

అపరాలు

కందులు	130.00
మినుములు	184.00
పెసలు	145.00
శనగలు	170.00
వేరుశనక్కాయి	121.78
వేరుశనగ పప్పు	200.00
వేరుశనగ నూనె	413.00

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జూన్ 26—

వేరుశనగ నూనె	401.00
వేరుశనగ పిండి	47.00
వేరుశనగపప్పు	158.00
ఆముదం నూనె	310.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్ జూన్ 26—

శ్రీ కె. అయ్యవకారామ్ అండ్ కో వారి వద్ద దినపటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం. 43989)

[ధరలు 100 కి. గ. లకు]

వనువు	230.00	240.00
కందులు	140.00	144.00
ఎర్ర కందులు చిన్నవి	130.00	135.00
పెసలు	14[illegible].00	145.00
మినుములు	19[illegible].00	200.00
శనగలు	166.00	170.00
ఉలవలు	70.00	72.00
వత్తి గింజలు	80.00	82.00
మందినూనె	40.50	40.70
పెద్ద కందిపప్పు	192.00	196.00
చిన్న కందిపప్పు	183.00	186.00
మినపప్పు	260.00	290.00
పెసరపప్పు	195.00	200.00
వేరి శనగపప్పు	180.00	185.0
ఇలాతికాయ	140.00	150.0
రవియాలు	150.00	175.00
శనగపప్పు	216.00	220.00
బెల్లం	140.00	145.00
మిర్చి	200.00	350.00
ఎంతవందు	270.00	400.00
ఉల్లిగడ్డలు	2[illegible].00	37.65
నాటుగోధుమలు	150.00	152.00
ఎర్ర గోధుమలు	120.00	126.00
మక్క గోధుమలు	148.00	150.00
తునుములు	110.00	118.00
నువ్వులు [తెల్లవి]	250.00	275.00
ఇలాతి పలుకులు చిన్నవి	182.00	184.00
ఇలాతి పలుకులు పెద్దవి	256.00	26[illegible].00
అముదాలు	132.00	137.00

సాలార్‌జంగ్ మ్యూజియంలో వర్ణచిత్రాల చోరీ

పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్, జూన్ 26— ప్రపంచ ప్రఖ్యాతి చెందిన స్థానిక సాలార్‌జంగ్ మ్యూజియంలోని వర్ణచిత్రాల దొంగతనం గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు బోర్డు చైర్మన్ అయిన గవర్నరు సూచనపై ఈ దర్యాప్తు సాగుతున్నది.

49 చిత్రాల వరకు మ్యూజియంనుంచి పోయినట్లు తెలుస్తున్నది ఈ దొంగతనం దృష్ట్యా మ్యూజియంలో ఇంకేవైనా వస్తువులు జాబితాను రూపొందిస్తున్నారు.

కలకత్తాలో ఈడెన్ గార్డెన్స్‌వద్ద అల్లరిమూకదౌర్జన్యం

రాళ్ళు రువ్వగా 12 మందికి గాయాలు : పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

కలకత్తా జూన్ 26— తూర్పు బెంగాల్, మోహన్‌బగన్ మధ్య జరుగుతున్న ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను చూడడానికి ఒక అల్లరిమూక ఈడెన్ గార్డన్స్‌లోపలికి వెళ్ళడానికి ప్రయత్నం చేసి. ఆ ప్రయత్నం విఫలమవడంతో రాళ్ళు ఇటుకలు విసరారు.

ఈ సంఘటనలో ఒక అసిస్టెంట్ పోలీసు కమిషనర్‌తోసహా 12 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో ఐదుగురు పోలీసు కానిస్టేబుల్సు వున్నారు. ఐదుగురిలో ఒకరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినారు.

అంతకుముందు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ సంఘటన సందర్భంగా ఇంతవరకు 25 మందిని అరెస్టు చేశారు

అయిదు గాయపడిన వ్యక్తులు కలిగివున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు

ఈడెన్ గార్డెన్ ముందు ఐదువేలమంది ఎక్కడ గుమిగూడి మ్యాచ్ ప్రారంభం కాకముందే గేటులను బద్దలుకొట్టి లోపలికి చొచ్చుకు వెళ్ళడానికి ప్రయత్నించారని. వీరిని గేటు కీపరులు అడ్డుకోవడం తో ప్రజలు రాళ్ళు, రువ్వడం ప్రారంభించారని, 12 మంది గాయపడ్డారని అల్లరిమూక చెరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారని పోలీసులు తెలిపారు.



క్రీడాభిరామం

"ఎ" డివిజన్ లీగ్ క్రికెట్:

వహీద్ యార్ ఖాన్, జయంతిలాల్ సెంచరీలు

"బి" డివిజన్‌లో ఇందర్‌రాజ్‌చే సెంచరీ

హైదరాబాద్ జూన్ 26— స్టేట్ బ్యాంకుకు చెందిన వహీద్ యార్ ఖాన్, దక్కన్ బ్లూస్‌కు చెందిన జయంతిలాల్ విన్న ఇక్కడ "ఎ" డివిజన్ లీగ్ క్రికెట్ మూడవ రౌండ్‌లో చెరి ఒక సెంచరీ సాధించారు

వహీద్ 126 పరుగులలో (నాటౌట్) 15ఫోర్లు కూడా వున్నవి. వహీద్ సెంచరీ. స్టేట్‌బ్యాంకు జట్టు 221 (రెండు వికెట్లు) పరుగులకి డిక్లేర్ చేసి స్టేషన్ సర్వీసెస్‌ను పది వికెట్ల తేడాతో ఓడించడానికి తోడ్పడింది.

స్టేట్ బ్యాంకు పది పాయింట్లు సాధించింది.

సర్వీసెస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 112 పరుగులు రెండవ ఇన్నింగ్స్‌లో 122 పరుగులు చేయడంతో స్టేట్ బ్యాంకు ఇంకా గెలుపుకు 15 పరుగులు చేయవలసి వచ్చింది. వికెట్లు నష్టపోకుండా రెండవ ఇన్నింగ్స్‌లో ఈ 15 పరుగులు సాధించారు.

దక్కన్ బ్లూస్, సి. వి ఎస్. సు 119 పరుగులకి ఔట్ చేసి. తొమ్మిది వికెట్లకు 228 పరుగులు చేసింది. జయంతిలాల్ బ్లూసి తరపున 130 పరుగులు (నాటౌట్) చేశారు. దీనిలో 16 ఫోర్సు రెండు సిక్సెస్ కూడా కలవు.

పరిశాల వివరాలు:

హైదరాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్ 32 (బాలకృష్ణ 18 కి ఆరు వికెట్లు, జయసింహ పదిం ఆరు). 47 (జయసింహ 27 కి ఏడు వికెటు. బాలకృష్ణ 15 కి మూడు) స్కోరుతో మారేడుపల్లి క్రికెట్ క్లబ్ చేతిలో ఓడిపోయింది.

మారేడుపల్లి క్రికెట్ క్లబ్ మొదటి ఇన్నింగ్సులో ఏడు వికెట్ల నష్టానికి 82 పరుగులు (బాదర్ 27 కి ఏడు) చేసి డిక్లేర్ చేసింది రెండవ ఇన్నింగ్సులో రెండు వికెట్లు. 20 పరుగులు చేసింది ఈ పోటీ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగింది.

స్టేట్‌బ్యాంకు జట్టు రెండు వికెట్లకు 221 పరుగులు (డిక్లేర్డ్). వికెట్లు నష్టపోకుండా 15 పరుగులుచేసి స్టేషన్ సర్వీసెస్ పై గెలుపొందింది. స్టేషన్ సర్వీసెస్ 112పరుగులు, 122 పరుగులు చేసింది. ఈ పోటీ చాదర్ ఘాట్‌లో జరిగింది.

సౌత్ సెంట్రల్ రైల్వేస్టోర్సు అసోసియేషన్ 105 16 (నాలుగు వికెట్లకు) చేసి సికింద్రాబాద్ యూనియన్ క్రికెట్ క్లబ్ (ఏడు వికెటుకు 195) చేతిలో ఓడిపోయింది. ఈ పోటీ జంటనగరాల గ్రౌండ్సులో జరిగింది.

క్రికెట్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ 119 పరుగులు చేసి దక్కన్ బ్లూసి క్రికెట్ క్లబ్ (తొమ్మిది వికెట్లకు 228) చేతిలో ఓడిపోయింది ఈ పోటీ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గ్రౌండ్‌లో జరిగింది.

పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మరొక పోటీలో హైదరాబాద్ స్టేట్ బ్యాంకు జట్టు 9 వికెట్లకు 232 పరుగులుచేసి రోడ్ (ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ (101 పరుగులకు కు ఓడించింది.

"బి" డివిజన్ లీగ్ పోటీలో ఇందర్‌రాజ్ 12 ఫోర్సు, 5 సిక్సెస్ చేసి సెంచరీ సాధించారు.

ఇందర్‌రాజ్ ఆర్ పెయింట్ తరపున ఆడారు

ఆర్ పెయింట్సు 5 వికెట్లకు 220 పరుగులు (డిక్లేర్డ్) చేసి. ఎ.పి పెట్రోలియమ్ ను ఓడించింది. ఇ దరరాజ్ మొత్తం 113 పరుగులు సాధించారు పెట్రోలియమ్ జట్టు రెండు ఇన్నింగ్స్‌లోను 50, 81 పరుగులు సాధించింది.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao